# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య  సంచలన దినపత్రిక

ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్  సంపుటి : 03  సంచిక : 357  ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య  పేజీలు : 08,  గురువారం 12-02-2026  సెల్ : 9440912389, 9490315559  వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




2లో

నా మాటలు ఎలా లీక్ అయ్యాయి..?

బీఆర్ఎస్ ఇప్పటికీ ఫోన్ ట్యాప్ చేస్తోందేమో!



హాస్టళ్ల మెనూలో కక్కుర్తి..

వార్డెన్లకు మంత్రి సవిత హెచ్చరిక

## కూటమి ప్రభుత్వం కావాలనే గవర్నర్‌తో

# తప్పుడు ప్రసంగం చేయిస్తోంది

### వైఎస్సార్‌సీపీ నిరసనలతో దద్దరిల్లిన సభ

ఏపీలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు.

గవర్నర్ ప్రసంగంలో అన్ని అబద్దాలు, అసత్యాలు ఉన్నాయని.. కూటమి ప్రభుత్వం కావాలనే గవర్నర్‌తో తప్పుడు ప్రసంగం చేయిస్తోందని వైఎస్సార్‌సీపీ నేతలు ఆరోపించారు.



ఏపీలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. అయితే, గవర్నర్ ప్రసంగంలో అన్ని అబద్దాలు, అసత్యాలు ఉన్నాయని.. కూటమి ప్రభుత్వం కావాలనే గవర్నర్‌తో తప్పుడు ప్రసంగం చేయిస్తోందని మిగతా 2లో

## దేశ ప్రయోజనాలు తాకట్టు పెట్టారా?



లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

భారత్–అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందాన్ని ఆయన ఒక 'లొంగుబాటు'గా అభివర్ణించారు.

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతా 2లో

## అసెంబ్లీకి ప్రతి ఎమ్మెల్యే రావాలని,

# సమయ పాలన పాటించాలి

### అన్ని విషయాలు నోట్ చేస్తా

ఎప్పటికప్పుడు వివరించాలి...

కూటమి ఎమ్మెల్యేల పని తీరుపై సీఎం చంద్రబాబు నాయుడు మరోసారి అసంతృప్తి వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎన్డీయే శాసనసభా పక్ష నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు.

40 మంది ఎమ్మెల్యేలను పిలిపించుకుని అసెంబ్లీ సమావేశాల సమయంలో మాట్లాడతానని చెప్పారు.



కూటమి ఎమ్మెల్యేల పని తీరుపై సీఎం చంద్రబాబు నాయుడు మరోసారి అసంతృప్తి వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎన్డీయే శాసనసభా పక్ష నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిగతా 2లో

## అమెరికా మమ్మల్ని టాయిలెట్ పేపర్ కంటే హీనంగా వాడింది



జిహాద్ కోసం కాదు, అమెరికా మద్దతు కోసమే యుద్ధాల్లో పాల్గొన్నాం

ఆఫ్ఘనిస్థాన్ విషయంలో అమెరికా తమ దేశాన్ని ఒక టిష్యూ పేపర్‌లా వాడుకుని వదిలేసిందని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీలో జాతీయ భద్రత, ఉగ్రవాదంపై మిగతా 2లో

## స్కూల్‌లో కాల్పుల కలకలం.. 10 మంది మృతి



కెనడాలోని బ్రిటీష్ కొలంబియా ప్రాంతంలోని టంబ్లర్ రిడ్జ్ సెకండరీ స్కూల్‌లో కాల్పుల ఘటన చోటుచేసుకుంది.

కొలంబియా: కెనడాలోని బ్రిటీష్ కొలంబియా ప్రాంతంలోని టంబ్లర్ రిడ్జ్ సెకండరీ స్కూల్‌లో కాల్పుల ఘటన చోటుచేసుకుంది. ఈ దారుణంలో ఆరుగురు విద్యార్థులు, సిబ్బంది మిగతా 2లో

## చమురు కొనకుండా భారత్‌ను అడ్డుకుంటోంది



అమెరికాకు కావాల్సింది ఆర్థికపరమైన ఆధిపత్యం

అందుకే ఇతర దేశాలపై టారిఫ్‌లు, ఆంక్షలు

రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ ఆరోపణలు

మాస్కో: ప్రపంచ దేశాలపై ఆర్థికపరమైన ఆధిపత్యం సాధించేందుకు అమెరికా టారిఫ్‌లు, ఆంక్షలు, ప్రత్యక్ష నిషేధాల వంటి అనేక రకాల అక్రమ విధానాలను అమలు చేస్తోందని మిగతా 2లో

## 11వ తేదీ.. 11 మంది..

## 11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారుగా



- గవర్నర్ ప్రసంగానికి పదేపదే ఆటంకం కలిగించిన వైసీపీ ఎమ్మెల్యేలు
- ప్రసంగం కొనసాగుతుండగానే జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేల వాకౌట్
- 11వ తేదీన 11 నిమిషాలకు మించి వారు సభలో లేరన్న అయ్యన్నపాత్రుడు
- చాలాకాలం తర్వాత ఏపీ అసెంబ్లీకి వచ్చిన జగన్.. కొద్దిసేపు మాత్రమే ఉండి వెళ్లిపోయారు.

చాలాకాలం తర్వాత ఏపీ అసెంబ్లీకి వచ్చిన జగన్.. కొద్దిసేపు మాత్రమే ఉండి వెళ్లిపోయారు. అసెంబ్లీ వాయిదా తర్వాత లాబీలో కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలతో ముచ్చటించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. మిగతా 2లో

## శాఖాపరంగా, వ్యక్తిగతంగా ఎక్కడా తప్పు చేయలేదు



- ఎవరో ఉద్దేశపూర్వకంగా రాసి ఉంటారు
- తన కుటుంబం ఆందోళన చెందుతోందన్న కందుల దుర్గేశ్
- మావోయిస్టుల పేరుతో వచ్చిన బెదిరింపు లేఖపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ స్పందించారు.

మావోయిస్టుల పేరుతో వచ్చిన బెదిరింపు లేఖపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ స్పందించారు. ఈ బెదిరింపు లేఖతో తన కుటుంబం ఆందోళన చెందుతోందని మిగతా 2లో

## రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థ

# నిర్మాణమే లక్ష్యం

### గవర్నర్ ప్రసంగం బాయ్‌కాట్.. వైసీపీ వాకౌట్

### 2019 తర్వాత వ్యవస్థాగత పాలనా వైఫల్యాలు..

### ప్రగతిపథం వైపు ప్రయాణం..

### విధానాలు, వ్యవస్థలు, వ్యయ ప్రాధాన్యతలలో కీలక సవరణలు చేశాం

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ..ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.

రాష్ట్ర విభజన తర్వాత ఏపీ ఎన్నో సవాళ్లను తట్టుకుని నిలబడగలిగిందని కితాబిచ్చారు.

దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతోందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు.

2019 తర్వాత రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, విద్యుత్, సాగునీటిపారుదల రంగాలు తీవ్ర తిరోగమనం చెందాయని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు.

చేదు అనుభవాలతో విసిగివేసారిన ఏపీ ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని తెలిపారు.

ప్రస్తుతం తమ ప్రభుత్వం పునరుద్ధరణ దశ నుంచి ప్రగతిపథం వైపు పయనిస్తోందని అన్నారు.

సూపర్–6 ఇతర సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని అన్నారు.

ప్రస్తుతం అభివృద్ధి కార్యకలాపాలను పునఃప్రారంభించడంపైనే ప్రధానంగా దృష్టి పెట్టామని గవర్నర్ తెలిపారు.



ప్రస్తుతం తమ ప్రభుత్వం పునరుద్ధరణ దశ నుంచి ప్రగతిపథం వైపు పయనిస్తోందని అన్నారు. సూపర్–6 ఇతర సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ ..ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ ఎన్నో సవాళ్లను తట్టుకుని నిలబడగలిగిందని కితాబిచ్చారు. దీర్ఘకాలిక ప్రయోజనాలను మిగతా 2లో

## వేలాది మంది విద్యార్థులకు చదువులో ఆర్థిక భారం తగ్గుతుంది



- ఏపీ విద్యార్థులకు గుడ్‌న్యూస్ చెప్పిన మంత్రి నారా లోకేశ్
- అసెంబ్లీలో పవన్ కల్యాణ్ ఛాంబర్ కు వెళ్లి కలిసిన నారా లోకేశ్
- గవర్నర్ ప్రసంగం అనంతరం అసెంబ్లీ రేపటికి వాయిదా
- తాజా రాజకీయ పరిణామాలపై చర్చించిన పవన్, లోకేశ్

ఏపీ విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుభవార్త చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మిగతా 2లో

హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని వైసీపీ చూస్తోందని ఆరోపణ

వైసీపీపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

అసెంబ్లీ సమావేశాలకు హాజరైన 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగిస్తుండగా 11 నిమిషాల పాటు నిరసన తెలిపి వాకౌట్ చేశారు.

వైసీపీ కుట్రల పట్ల కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వైసీపీ హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆరోపించారు.

దక్షిణ భారతదేశంలో ప్రతి ఒక్కరూ హిందూమతాన్ని గౌరవిస్తారని అన్నారు.

మన ప్రభుత్వంపై జగన్, ఆయన పార్టీ చేసే కుట్రలను గుర్తించాలని అన్నారు.అనంతరం, పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, సభలో ఎంతసేపు మాట్లాడామనే దానికంటే అవసరమైన విషయం ఎంత మాట్లాడామనేది ముఖ్యమని అన్నారు.

## వైసీపీ కుట్రల పట్ల టీడీపీ, జనసేన, బీజేపీ

# అప్రమత్తంగా ఉండాలి

### కూటమికి విఘాతం కలిగించొద్దు: డిప్యూటీ సీఎం పవన్

### చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం

### వైసీపీ కుట్రలపై అప్రమత్తంగా ఉండాలి

వైసీపీ కుట్రల పట్ల కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వైసీపీ హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆరోపించారు.



వైసీపీపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరైన 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగిస్తుండగా 11 నిమిషాల పాటు నిరసన తెలిపి వాకౌట్ చేశారు.అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం కమిటీ హాలులో చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో మిగతా 2లో

## పోలవరంపై రాజీపడొద్దు.. ఏపీని అప్పుల కుప్పగా మార్చొద్దు



- 20 నెలల్లోనే రూ.3.20 లక్షలకోట్ల అప్పులా?
- పోలవరం ఎత్తు 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు కుదింపు ఆంధ్రులకు తీరని ద్రోహం
- వైఎస్ జగన్ నిర్మించిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ సరికాదు

తమ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి స్పష్టం చేశారు. పోలవరం ఎత్తు తగ్గించి ఆంధ్రప్రదేశ్ రైతులకు అన్యాయం మిగతా 2లో

అఖండ భూమి
గురువారం 12-02-2026

# పాములపాడు మండలంలో నూతన పెట్రోల్ పంప్ ప్రారంభం..!!

మఖ్య అధితిగా..!!టి.డి.పి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర.శివానందరెడ్డి..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా పాములపాడు మండలం జూటూరు గ్రామ పొలిమేరలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ పంప్‌ను ఘనంగా ప్రారంభించారు.బాణకచెర్ల గ్రామానికి చెందిన రత్నమయ్య ఆహ్వానం మేరకు నంద్యాల పార్లమెంట్ టి.డి.పి ఇంచార్జ్ మాండ్ర.శివానందరెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి మౌలిక సదుపాయాలు పెరగడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని పేర్కొన్నారు.పెట్రోల్ పంప్ ఏర్పాటుతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఇంధనం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి,కన్వీనర్ రవీంద్రారెడ్డి,రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం.వెంకటేశ్వర్లు,తిమ్మారెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి,వెంకటేశ్వరరావు,భాస్కర్ రెడ్డి,హరిప్రసాద్,సొసైటీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి,గోవిందు,లక్ష్మీకాంత్ రెడ్డి,రుద్రవరం.సురేష్,కరీంబాష, నారపరెడ్డి,పూసల కృష్ణ,ఆఫీజ్,మధు,నాగలక్ష్మి రెడ్డి,కన్వీనర్ జి.మోహన్ రెడ్డి,క్లస్టర్ గిరిశ్వర్ రెడ్డి, రవికాంత్, మూర్తుజావాలి,జాకీర్ హుసైన్,జమీల్,టి డి.పి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి.పేదలకు పెన్నిధి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**వేల్పనూరు శ్రీశైలం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** వేల్పనూరు సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారు అన్నారు. బుధవారం నియోజకవర్గానికి చెందిన 41 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.23 లక్షలు, విలువగల చెక్కులను వేల్పనూరు నందు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి,కి కృతజ్ఞతలు తెలిపారు,.

# శ్రీశైలంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి




**శ్రీశైలం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైలానికి భారీగా తరలివస్తున్న భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం శ్రీశైలంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, ఈ సందర్భంగా బస్సుల ఫ్రీక్వెన్సీ, రాకపోకల సమయాలు, వివిధ ప్రాంతాలకు బయలుదేరే బస్సుల షెడ్యూల్ తదితర అంశాలపై ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్‌లో బస్సులు సమయపాలన పాటిస్తున్నాయా లేదా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుతున్నాయా అన్న విషయాలను ప్రయాణికులతో నేరుగా ముఖాముఖి మాట్లాడి తెలుసుకున్నారు. భక్తులకు స్పష్టమైన సమాచారం అందించేందుకు బస్టాండ్‌లో సమర్థవంతమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి, ఏ బస్సు ఏ ప్లాట్‌ఫారమ్ వద్దకు వస్తుందో, ఏ సమయానికి బయలుదేరుతుందో నిరంతరం ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రద్దీ సమయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, భక్తులు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. అలాగే ప్రయాణికులకు కూర్చునే సదుపాయాలు తగినంతగా ఉన్నాయా లేదా, పారిశుధ్య పరిస్థితి ఎలా ఉందో, టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా జరుగుతోందా లేదా అన్న విషయాలను పరిశీలించారు. బస్టాండ్‌లో ఫ్యాన్లు సక్రమంగా పనిచేయాలనీ, త్రాగునీటి సదుపాయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా, అవసరమైతే అదనపు బస్సులు నడపాలని, రాత్రి వేళల్లో కూడా సేవలను బలోపేతం చేయాలని ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ సూచించారు.

# కాణిపాక దేవస్థానం వారిచే పట్టువస్త్రాల సమర్పణ





**శ్రీశైలం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం, కాణిపాకం వారు శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. కాణిపాక దేవస్థానం తరుపున ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ మణినాయుడు, కార్యనిర్వహణాధికారి కె. పెంచలకిషోర్, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకస్వాములు, ఈ పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది. ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి ఈ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు, కార్యనిర్వహణాధికారియం. శ్రీనివాసరావు, పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకస్వాములు, వేదపండితులు, శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం అధికారులకు స్వాగతం పలికారు. తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం కాణిపాక దేవస్థాన అధికారులు, అర్చకులు మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి వస్త్ర సమర్పణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోవడం వలన ఎంతో ఆధ్యాత్మికానుభూతి కలిగిందన్నారు. కాణిపాక దేవస్థానం తరుపున శివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఆనవాయితీగా పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతోందన్నారు.

# సాక్షాధారాలు లేవంటూ కేసు కొట్టివేత

నిందితుల తరుపున న్యాయవాది నేనావత్ అశోక్. నాయక్ వాదనాలు వినిపించారు.

**మార్కాపురం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** హత్య కేసులో సరైన సాక్షాదారులు లేనందున కేసు కొట్టి వేస్తూ మార్కాపురం జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి ఎం. శుభావాణి మంగళవారం తీర్పునిచ్చారు. కేసు పూర్వపరాల ప్రకారం ప్రకాశం జిల్లా బురుజు పల్లె తండా నివాసానికి చెందిన ఇస్లావత్.జ్యోతిబాయి 2022వ సంవత్సరంలో ఆత్మహత్య చేసుకుంది. “మృతురాలు తన తమ్ముడు” ఆత్మహత్య చేసుకోలేదని భర్త భూక్యా స్వామి నాయక్ చంపి” ఆత్మహత్యగా చిత్రీకరించారని” గిద్దలూరు పోలీస్ స్టేషన్ నందు అప్పట్లో ఫిర్యాదు చేశారు. నాటి నుంచి కేసు మార్కాపురం జిల్లా ఆరోవ అదనపు న్యాయమూర్తి కోర్టులో విచారణ జరుగుతుంది. మంగళవారం విచారణ భాగంగా మృతురాలు భర్త భూక్యా.స్వామి నాయక్ హత్య చేసినట్లు సరైన ఆధారాలు లేనందున కేసు కొట్టి వేస్తూ మార్కాపురం జిల్లా ఆరో ఆదరణపు న్యాయ మూర్తి ఎం. శుభావాణి తీర్పునిచ్చారు. నిందితుల తరఫున న్యాయవాది నేనావత్ అశోక్.నాయక్ వాదనాలు వినిపించారు.

# ప్రజా సంతోషమే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరమావధి

మాట తప్పని నాయకుడుగా రాజకీయాల్లో సరికొత్త చరిత్ర

జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** గొప్ప పాలకుడు ఎప్పుడూ ప్రజల సంతోషంలోనే తన సంతోషాన్ని వెతుక్కుంటారన్న చాణక్య నీతికి నిలువెత్తు నిదర్శనంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిలుస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటెల బాలాజీ కొనియాడారు.బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ప్రజాసేవే పరమావధిగా తలుస్తూ ...నిత్యం ప్రజల సమస్యలు తీరుస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల హృదయాల్లో నిలిచిపోతున్నారని చెప్పారు. తన దృష్టికి వచ్చిన సమస్యలకు పరిష్కారం చూపుతూ, అభాగ్యులకు అండగా అపన్న హస్తం అందిస్తూ రాజకీయాల్లో కొత్త చరిత్ర సృష్టిస్తున్నారని వివరించారు.

**ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా...**

జనసేన పార్టీ సేవకు మారోపేరుగా ఉండాలని పవన్ కళ్యాణ్ భావిస్తారని, గతం నుంచి ప్రజలకు ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ అండగా నిలుస్తున్నారని బాలాజి చెప్పారు. గతంలో కూడా పవన్ కళ్యాణ్ అధికారంలో లేకపోయినా ప్రజల కోసం ముందుకు వచ్చి అనాధ పిల్లల సంరక్షణ, విద్య, వైద్యం, రహదారులు వంటి అంశాలపై తన వంతు సహాయాన్ని అందించారని గుర్తు చేశారు. మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపించే నాయకత్వమే ఆయన ప్రత్యేకత అని పేర్కొన్నారు, పిఠాపురంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన ఇద్దరు చిన్నారులకు నెలకు 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం, నివాసం కోసం ఇల్లు, నాణ్యమైన విద్యను అందిస్తామని భరోసా ఇచ్చారని, ఈ ఒక్క నియోజకవర్గంలోనే 42 మంది అనాథ పిల్లలను అక్కున చేర్చుకోవడం ఆయన త్యాగనిరతికి నిదర్శనమన్నారు.ఆత్మహత్య చేసుకున్న వేలాది మంది రైతు కుటుంబాలకు తన సొంత నిధి నుండి లక్షలాది రూపాయల సహాయం అందించారని గుర్తు చేశారు. ఎక్కడైనా మాట ఇస్తే ఆ మాట నిలుపుకోవడంలో పవన్ కళ్యాణ్ ముందంజలో ఉన్నారని వెల్లడించారు. చిలకలూరిపేటలో కూడా శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సందర్శించి, విద్యార్థుల కోరికను సొంత నిధులు వెచ్చించి రోజుల వ్యవధిలోనే తీర్చిన ఘనత పవన్‌కళ్యాణ్‌కే సొంతమన్నారు. పవన్ కళ్యాణ్ తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం చూపుతూ, అభాగ్యులకు అండగా నిలుస్తూ రాజకీయాల్లో కొత్త చరిత్ర సృష్టిస్తున్నారని, పదవిని బాధ్యతగా భావిస్తూ ఆయన చేస్తున్న కృషి ఆదర్శనీయమన్నారు.

# నాయకురాలు అంటే ఇలా ఉండాలి..!! తనకు సేవలు అందిస్తున్న బృందంకు నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి ఢిల్లీ టూర్..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** పార్లమెంట్ సభ్యురాలుగా ప్రజలకు దగ్గరుండి సేవ చేయడానికి తనతో పాటు నిరంతరం సొంత వాళ్ళలా పనిచేసే ప్రభుత్వ సెక్యూరిటీ,కంప్యూటర్ ఆపరేట్,ఫొటో,వీడియో గ్రాఫర్,ప్రయివేట్ సెక్యూరిటీ,వాహన డ్రైవర్లు,వ్యక్తిగత సిబ్బంది,వంట మనిషి బృందం అవసరం,తనతో పాటు నంద్యాల పార్లమెంట్ ప్రజల కోసం నిత్యం పనిచేస్తున్న బృందానికి ఆట విడుపులా వారి సంతోషంమే నా సంతోషమని భావించి ఐదు రోజులు తన సొంత ఖర్చులతో తన ఇంటిలోనే బస ఏర్పాటు చేసి,వాహనాలు సమకూర్చి భారత పార్లమెంట్ తో పాటు,ఢిల్లీ నగరం,ఢిల్లీ చుట్టు ప్రక్కన ప్రసిద్ధ ఆధ్యాత్మిక,పర్యాటక ప్రాంతాలను చూసేలా ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి తన 13 మంది బృందానికి ఢిల్లీ టూర్ ఏర్పాటు చేసి మనసున్న మా నంద్యాల ఎం.పీ అనిపించుకున్న డాక్టర్ బైరెడ్డి.శబరి.మొదటి రోజు దేశ గౌరవానికి ప్రతీక అయిన రాష్ట్రపతి భవన్,వీరుల త్యాగాలను స్మరింపజేసే ఇండియన్ గేట్ సందర్శన,భారతదేశ చరిత్ర,సంస్కృతి,దేశభక్తిని ప్రత్యక్షంగా చూసి అనుభవించే ఈ ప్రయాణం మనసుకు గర్వాన్ని,హృదయానికి అపారమైన ఆనందాన్ని కలిగించిందనీ,భారతదేశ గొప్ప చరిత్రను తెలుసుకునేలా ఇలాంటి విలువైన అవకాశాన్ని నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి కల్పించారని,రెండో రోజు శ్రీకృష్ణుడు జన్మించిన పవిత్ర భూమి మథురలో ఆలయ దర్శనం,బృందావనం లో ప్రేమ్ మందిర్,ఇస్కాన్ టెంపుల్,దుర్గమ్మ దేవి,మహా పరమేశ్వరుని,శనేశ్వరుడు ఆలయాలను దర్శించుకున్నారు.అనంతరం ప్రేమకు ప్రతీక అయిన ఆగ్రా తాజ్ మహల్,చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ఆగ్రా ఫోర్ట్‌ను సందర్శించి మరిచిపోలేని అనుభూతులను సొంతం చేసుకున్నారు.మూడవ రోజు పార్లమెంట్ భవనం లో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలుగా తను ఉంటున్న ఆఫీస్,టీ.డీ.పీ పార్లమెంటరీ హాల్,తదితర వాటిని ప్రభుత్వ సెక్యూరిటీ అనుమతితో దగ్గరుండి చూపించి మధుర జ్ఞాపకంగా తన టీం తో నంద్యాల ఎం.పీ డాక్టర్.బైరెడ్డి.శబరి భారత పార్లమెంట్ భవనం ముందు గ్రూప్ ఫొటో మరచిపోలేని అనుభూతిని సొంతం చేసుకున్నామని,ఈ ప్రయాణం మనసుకు గర్వాన్ని,హృదయానికి అపారమైన ఆనందాన్ని కలిగించిందని,భారతదేశ గొప్ప చరిత్రను తెలుసుకునేలా ఇలాంటి విలువైన అవకాశం కల్పించిన నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరికీ ప్రత్యేకంగా వారు ధన్యవాదములు తెలిపారు.

# శ్రీశైలంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి





**శ్రీశైలం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైలానికి నడకదారిన భారీగా తరలివస్తున్న భక్తులకు అందిస్తున్న వైద్య సేవలపై నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారు బుధవారం శ్రీశైలంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నడకదారిన పాదయాత్ర ద్వారా చేరుకున్న భక్తులకు అందిస్తున్న వైద్య చికిత్సలు, అత్యవసర సేవలు, ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) సదుపాయాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు మరియు అస్వస్థతకు గురైన భక్తుల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యక్షంగా ఆరా తీశారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్సలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో కల్పించిన పడకల సదుపాయం, తాగునీటి ఏర్పాటు, విశ్రాంతి గదులు, శుభ్రత నిర్వహణ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఔషధాల లభ్యత, అత్యవసర మందుల నిల్వలు, అవసరమైన వైద్య పరికరాల అందుబాటు పరిస్థితిపై వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే స్పందించేలా సిద్ధంగా ఉండాలని సూచించారు. వైద్య సిబ్బంది హాజరు, డ్యూటీ చార్ట్, రోగుల నమోదు విధానం తదితర పరిపాలనా అంశాలను కూడా కలెక్టర్ సమీక్షించారు. భక్తులకు సమయానుకూలంగా, నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. సేవలలో నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని వైద్యాధికారులకు ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రతి భక్తుడికి అవసరమైన వైద్య సహాయం తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పాదయాత్ర ద్వారా వచ్చే భక్తుల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు.

# శ్రీశైలానికి వచ్చే భక్తులకు మెరుగైన ఏర్పాట్లు

దర్శనానికి వచ్చే భక్తులు సంయమనం పాటించాలి

జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియాలి




**శ్రీశైలం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల బ్రహ్మోత్సవాల సందర్భంగా క్షేత్రానికి వచ్చే భక్తుల కోసం పూర్తి స్థాయి ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం శ్రీశైలం కమాండ్ కంట్రోల్ రూంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల దృష్ట్యా జిల్లా యంత్రాంగం సమన్వయంతో దేవాదాయ, అటవీ, పోలీసు, రెవెన్యూ తదితర శాఖలు సమగ్ర చర్యలు చేపట్టాయని తెలిపారు. ఈ ఏడాది కాలినడకన వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. నిన్న ఒక్కరోజే స్వామి, అమ్మవార్లను సుమారు 71 వేల మంది భక్తులు దర్శించుకున్నారని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం స్పర్శ దర్శనం, అలంకార దర్శనం కోసం వేర్వేరు క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్పర్శ దర్శనానికి కొంత సమయం ఎక్కువగా, అలంకార దర్శనం తక్కువ సమయంలో పూర్తవుతుందని చెప్పారు. అధిక రద్దీ కారణంగా దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టే అవకాశం ఉన్నందున భక్తులు సహనంతో వ్యవహరించాలని సూచించారు. శ్రీశైలం క్షేత్రానికి వచ్చే ప్రతి భక్తుడు ఆధ్యాత్మిక భావనతో దర్శనానికి వస్తారని, అదే భక్తి భావాన్ని దర్శనం పూర్తయ్యే వరకు కొనసాగించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అలాగే క్షేత్ర పరిశుభ్రతను కాపాడేందుకు భక్తులు ఉపయోగించిన ఆహార పదార్థాల అవశేషాలు, ప్లాస్టిక్ వస్తువులను తప్పనిసరిగా డస్ట్‌బిన్స్‌లో వేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారుల సహకారంతో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. రవాణా సౌకర్యం కోసం అదనంగా 460 బస్సులు నడుపుతున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని ఇతర శైవ క్షేత్రాల్లో కూడా ఇదే తరహా ఏర్పాట్లు చేపట్టామని, మహానంది క్షేత్రంలో శివరాత్రి సందర్భంగా సుమారు 30 వేల మంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

# శ్రీశైలం చేరుతున్న భక్తులకు కల్పించిన సౌకర్యాలపై సమగ్ర పర్యవేక్షణ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్





**శ్రీశైలం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ బుధవారం సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కూర్చొని క్యూలైన్లు, ట్రాఫిక్ నిర్వహణ, దర్శనాల ఏర్పాట్లు, అన్నదాన భోజనాల వసతులు, పార్కింగ్ ప్రదేశాలు, నడకదారి భక్తుల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక విశ్రాంతి కేంద్రాలు, తాగునీరు, వైద్య శిబిరాలు తదితర సదుపాయాలను సిసి కెమెరాల ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ముఖ్యంగా తొక్కిసలాటకు అవకాశం లేకుండా ప్రశాంత వాతావరణంలో దర్శనాలు జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నడకదారిలో వచ్చే భక్తులకు ప్రత్యేక వైద్య బృందాలు, మొబైల్ అంబులెన్సులు, తాగునీటి సదుపాయాలు, శుచితా ఏర్పాట్లు, భద్రతా చర్యలు పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని వాహనాలను నియంత్రిత పార్కింగ్ ప్రదేశాలకు మళ్లిస్తున్నామని, భక్తులు పోలీసు సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. క్యూలైన్లలో తొందరపడకుండా, చిన్నపిల్లలు మరియు వృద్ధులను ప్రత్యేక శ్రద్ధతో చూసుకోవాలని, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఎక్కువసేపు ఎండలో నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తగినంత తాగునీరు తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన పక్షంలో వెంటనే భద్రతా సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్కులు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ వ్యవస్థలను వినియోగించుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా తక్షణ స్పందన కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలానికి భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి, భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన దర్శనాన్ని కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు,,

# పురపాలిక ఎన్నికల్లో అక్రమాలు ఊచకోతలా బీఆర్ఎస్‌ను అడ్డుకునేందుకు జాతీయ పార్టీల గుప్త కలయిక: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సంచలన ఆరోపణలు

మహబూబ్‌నగర్‌లో కుటుంబంతో కలిసి ఓటు హక్కు వినియోగం సగానికి పైగా మున్సిపాలిటీలపై బీఆర్ఎస్ జెండా ఎగురుతుందన్న ధీమా





**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11. (అఖండ భూమి న్యూస్ ):** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని గీతం పాఠశాలలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన పురపాలిక ఎన్నికల నిర్వహణపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పురపాలిక ఎన్నికల సందర్భంగా విచ్చలవిడిగా డబ్బులు, మద్యం పంపిణీ జరిగిందని ఆయన ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు భారీగా డబ్బులు పంచారని, ప్రతి నియోజకవర్గానికి నిధులు అందించారని పేర్కొన్నారు. పోలీసుల సమక్షంలోనే ఈ పంపిణీ జరిగిందని విమర్శించారు. గతంలో పోలీస్ అధికారులు పకడ్బందీగా విధులు నిర్వహించేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు గురిచేస్తున్నారని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. అధికార దుర్వినియోగం జరుగుతున్నా ఎన్నికల సంఘం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. బ్యాలెట్ పత్రాల ముద్రణలో కూడా లోపాలు ఉన్నాయని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనేందుకు బీజేపీ, కాంగ్రెస్‌తో పాటు ఇతర అభ్యర్థులు కలిసి పనిచేస్తున్నారని ఆరోపించారు. జాతీయ పార్టీల నాయకులు ప్రజల ముందర పరస్పరం విమర్శలు చేసుకుంటూ, కింది స్థాయిలో మాత్రం ఒకటిగా పనిచేస్తున్నారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీకి ఉనికి లేదని చెప్పే నాయకులు అదే పార్టీ అభ్యర్థులను చూసి ఎందుకు భయపడుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. రాబోయే ప్రభుత్వం తమదేనని, పురపాలికలను బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ధైర్యం ఉంటే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను నిర్వహించి ప్రజాభిప్రాయం తెలుసుకోవాలని సవాల్ విసిరారు. ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని, సగానికి పైగా మున్సిపాలిటీలను గెలుచుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణం ఓటు వేయండి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పిలుపు



**పరిగి, ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** పరిగి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, ఆయన సతీమణి కొప్పుల ప్రతిమా రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక పోలింగ్ కేంద్రానికి చేరుకున్న వారు సిబ్బంది సమక్షంలో ఓటు నమోదు చేసి ప్రజాస్వామ్య పండుగలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చిన ప్రజలను ఉత్సాహపరుస్తూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి కలిగిన అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసే శక్తివంతమైన సాధనమని అన్నారు. మున్సిపల్ ఎన్నికలు పట్టణాభివృద్ధికి దిశానిర్దేశం చేసే కీలకమైనవని, పట్టణ ప్రజలు తమ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సరైన అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు. ఓటు వేయడం ద్వారా మంచి పాలనకు ప్రజలు తమ భాగస్వామ్యం అందించవచ్చని ఆయన తెలిపారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ మనసాక్షి మేరకు ఓటు వేయాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని, ఓటు శాతం పెరగడం ఆరోగ్యకర ప్రజాస్వామ్యానికి సూచికగా నిలుస్తుందని ఆయన అన్నారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొంటూ, ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఏపీలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్); అమరావతి:** రాష్ట్రంలోని విద్యార్థులకు మంత్రి నారా లోకేశ్ తీపి కబురు అందించారు. రూ.1200 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బకాయిలు విడుదల చేస్తూ ఆర్థిక శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.

## కామారెడ్డి లో ఓటు హక్కును వినియోగించుకున్న ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తన ఓటు హక్కును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ బుధవారం వినియోగించుకున్నారు. కామారెడ్డి పట్టణంలోని 151 పోలింగ్ బూతులు ఓటు హక్కును వినియోగించుకొని ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును వినియోగించుకోవడం గొప్ప విషయం అన్నారు. నచ్చిన నాయకత్వాన్ని ఎన్నుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు, అభివృద్ధికి ఓటు ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకున్న వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించిన జితేందర్ రెడ్డి మిథున్ రెడ్డి



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏపీ జితేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కేంద్రంలోని 44వ డివిజన్ పంచాయితీ రాజ్ కాలనీలో ఏర్పాటు చేసిన 200వ పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు వేశారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి కూడా కుటుంబ సభ్యులతో కలిసి అదే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించారు. ఈ సందర్భంగా ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటు కీలకమని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు ఉదయం నుంచే భారీగా తరలివచ్చి క్రమపద్ధతిలో క్యూలలో నిలబడి ఓటు వేశారు. మహిళలు, యువత ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ప్రజాస్వామ్య పండుగలో భాగమయ్యారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు చేపట్టిన ఏర్పాట్లు సక్రమంగా ఉన్నట్లు నాయకులు తెలిపారు.

## మొట్టమొదటి మున్సిపల్ ఎన్నికలు ఓటుతో అభివృద్ధికి మద్దతివ్వాలి: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నగరంలోని పద్మావతి కాలనీలో ఉన్న ప్రతిభా జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెం. 96లో బుధవారం ఉదయం 10:40 గంటలకు ఆయన తన శ్రీమతి యెన్నం ప్రసన్నతో కలిసి ఓటు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా రూపుదిద్దుకున్న తరువాత జరుగుతున్న మొట్టమొదటి ఎన్నికలు కావడం ఎంతో కీలకమని అన్నారు. నగర అభివృద్ధికి దోహదపడే నాయకత్వాన్ని ప్రజలు ఆలోచించి ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రతి ఓటరు తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియ బుధవారం వరకు కొనసాగుతుందని, అనంతరం అందరూ అన్నదమ్ముల్లా, ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసి మెలిసి ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు ఎలాంటి ఉద్రిక్తతలు, ఘర్షణలకు తావు ఇవ్వకుండా ప్రశాంత వాతావరణం నెలకొనేలా సహకరించాలని కోరారు. ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, 22వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ప్రవీణ్, నాయకులు రఘురామిరెడ్డి, రామేశ్వర్ రెడ్డి, రమేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌కు శివ స్వాముల సేవా దీక్ష కొమిరెడ్డిపల్లి సదాశివ ఆలయంలో విస్తృత పరిశుభ్రతా కార్యక్రమం





**గండీడ్ .ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** గండీడ్ మండలం కొమిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రసిద్ధ సదాశివ దేవాలయంలో శివ స్వాముల ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఉదయం నుంచే స్వాములు భక్తి భావంతో ఆలయ ప్రాంగణంలో శ్రమదానం చేపట్టి పరిశుభ్రతకు ప్రాధాన్యతను చాటారు. ఆలయ ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. అలాగే దేవాలయం చుట్టుపక్కల ఉన్న మురుగు కాలువలను శుభ్రం చేసి పరిశుభ్రమైన వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా స్వాములు "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదంతో పరిశుభ్రత యొక్క అవసరాన్ని గ్రామ ప్రజలకు వివరించారు. పరిశుభ్రత ఉంటేనే ఆరోగ్యం కాపాడుకోవచ్చని, ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, దేవాలయాలు, గ్రామ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. దేవాలయం అనేది ఆధ్యాత్మికతకు ప్రతీకగా ఉండటంతో పాటు పరిశుభ్రతకు కూడా ఆదర్శంగా నిలవాలని స్వాములు తెలిపారు. స్వాములు భక్తి, సేవా భావంతో చేసిన ఈ కార్యక్రమం గ్రామస్థుల్లో మంచి సందేశాన్ని చేరవేసింది. ఆలయ పరిసరాలను శుభ్రంగా మార్చడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. స్వాముల సేవా స్ఫూర్తిని చూసి గ్రామ యువత కూడా ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా స్వాములు "ఓం నమశ్శివాయ" నినాదాలతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. సమాజంలో పరిశుభ్రతపై అవగాహన పెంచేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత కొనసాగించాలని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన శివరాం మందిర్ ఆలయం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి ఏడు నిర్వహించే శివరాత్రి మహోత్సవాలకు చుట్టూ ప్రాంతాల ప్రజలు వేలాదిగా లక్షలాదిగా తరలివస్తారు. దోమకొండలో 12 తేదీ నుండి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. శివరాత్రి మహా సందర్భంగా దోమకొండలో వెలిసిన శివరాం మందిర్ ఆలయంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. రథోత్సవాలు, చక్కర తీర్థం, దోమకొండ గడికోట లోని మహదేవుని ఆలయంలో వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. శివరాత్రి రోజున భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు చేస్తారు. గడికోటలో సాంస్కృతిక కార్యక్రమాలు రాత్రి 12 గంటల వరకు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు లక్షలాదిమంది భక్తులు తరలివస్తారు. ముందస్తుగా ఈ ఉత్సవాల కోసం అదనపు బస్సు సౌకర్యాలతో పాటు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు.

## ఇండియా స్థాయిలో గోల్డ్ మెడల్ గెలిచిన మంగంపేట్ కూతురు శ్రీజ

షూటింగ్ బాల్‌లో తెలంగాణకు తొలి బహుమతి గ్రామంలో ఘన సన్మానం




**మహమ్మదాబాద్. ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** మంగంపేట్ గ్రామ ప్రతిష్ఠను జాతీయ స్థాయిలో నిలబెట్టిన ప్రతిభావంతురాలు బండారి శ్రీజను ఉమ్మడి గ్రామపంచాయతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బండారి సరోజ -- రాజు దంపతుల ఏకైక కుమార్తె అయిన శ్రీజ షూటింగ్ బాల్ క్రీడలో తెలంగాణ తరపున పాల్గొని ఇండియా స్థాయిలో తొలి బహుమతితో పాటు గోల్డ్ మెడల్ సాధించి విశేష ప్రతిభ కనబర్చింది. ఈ నెల 7, 8 తేదీలలో తిరుపతిలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో శ్రీజ అద్భుత ప్రదర్శన చేసి విజయం సాధించడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. గ్రామంతో పాటు దేశవ్యాప్తంగా మంగంపేట్‌కు మంచి పేరు తీసుకువచ్చిన శ్రీజను గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమానికి షూటింగ్ బాల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోపాలం, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు ఆడమ్స్ హాజరై శ్రీజను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మంగంపేట్ సర్పంచ్ పెంటయ్య, మంగంపేట్ తండా సర్పంచ్ సభవత్ గోపాల్, ఉమ్మడి గ్రామపంచాయతి మాజీ సర్పంచ్ గీతపాండు, మంగంపేట్ మాజీ సర్పంచ్ డి. శ్రీనివాస్, ఉపసర్పంచ్ లక్ష్మయ్య, గ్రామ పెద్దలు బాలయ్య, వెంకన్న, సతయ్య, బీఎస్పీ శ్రీనివాస్, చంటి బాబు, మంగంపేట్ తండా కారోబార్ గోపాల్, అయ్యూబ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీజ తల్లిదండ్రులు సరోజ, రాజు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై అభినందనలు తెలిపారు.

## భక్తులతో గౌరవంగా మాట్లాడుతూ వారిని గైడ్ చేయండి

మీకు నియమించిన డ్యూటీ ప్రదేశంలో అప్రమత్తంగా ఉండాలి.

సాయుధ బలగాల సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాణ్ IPS గారు ..





**శ్రీశైలం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం నందు జరుగుచున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బందోబస్తు విధులకు స్పెషల్ పార్టీ, ఆర్మ్డు రిజర్వు సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు సిబ్బంది కర్నూలు, నంద్యాల అన్నమయ్య మొదలగు జిల్లాల నుండి సుమారు 180 మంది సాయుధ బలగాల సిబ్బందికి లిజిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాణ్ గూరూ,దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీశైలంలో శివదీక్ష ధరించిన భక్తులకు సుధూర ప్రాంతాల నుండి ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రయాణించి దైవదర్శనానికి రావడం జరుగుతుందని కావున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా గౌరవప్రదంగా మాట్లాడుతూ వారు వెళ్ళవలసిన మార్గాల వైపు క్రమశిక్షణతో వెళ్లి దర్శనం చేసుకునే విధంగా దిశా నిర్దేశం చేయాలన్నారు. విధులలో ఉన్న సిబ్బంది ఎట్టి పరిస్థితులలోనూ సహనం కోల్పోరాదు. మీకు కేటాయించిన ప్రదేశాలలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలి. ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి. బందోబస్తుకు వచ్చిన సిబ్బందిని రెండు సెక్షన్లుగా విభజించి చంద్రావతి కళ్యాణమండపం, ఫ్రీ క్యూ లైన్ ,లడ్డు కౌంటర్, గంగాధర మండపం, నంది సర్కిల్, దాసరి సత్రం ,ఆర్టీసీ బస్టాండ్ ,సిద్ధరామయ్య కాంప్లెక్స్ పాతాళగంగ, స్నాన ఘట్టాలు మరియు పార్కింగ్ ప్రదేశాలలో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ గారు, శ్రీశైలం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జీవన్ గంగానాథ్ బాబు గారు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్ మరియు బాబు మరికొందరు అధికారులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి విద్యానగర్ కాలనీలో ఉన్న సీనియర్ సిటిజన్ ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెం. 111లో బుధవారం ఉదయం 11:20 గంటలకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ, కామారెడ్డి మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగారావేస్తాం అని అన్నారు. ఎన్నికలు పార్టీల నాయకులు ఎన్నికల సమయంలో ఎటువంటి ఉద్రిక్తతలు, ఘర్షణ లేకుండా పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని పేర్కొంటూ, ప్రజాస్వామ్యాన్ని బలపర్చే ఈ పవిత్రమైన హక్కును ప్రతి ఓటరు బాధ్యతగా భావించి తమ ఓటును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు.

## ముసలమ్మ గుట్ట శివాలయం జాతర పోస్టర్ల ఆవిష్కరణ చేసిన ఎస్సై ఇస్లావత్ నరేష్

జాడి దిలీప్ కుమార్ జిల్లా ఇంచార్జి.




**చింతలమానేపల్లి, ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం జిల్లా, చింతల మానేపల్లి మండలంలోని కర్జెల్లి గ్రామంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం ముసలమ్మ గుట్ట శివాలయం జాతర పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చింతలమానేపల్లి ఎస్సై ఇస్లావత్ నరేష్ జాతర పోస్టర్లను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై ఇస్లావత్ నరేష్ మాట్లాడుతూ ముసలమ్మ గుట్ట శివాలయం జాతర ప్రాంతీయంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఆధ్యాత్మిక వేడుక అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ జాతరకు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని తెలిపారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ శాఖ తరపున పూర్తి స్థాయి భద్రతా ఏర్పాట్లు చేపడతామని హామీ ఇచ్చారు. భక్తులు శాంతి భద్రతలు పాటిస్తూ ఆలయానికి వచ్చి దర్శనం చేసుకోవాలని సూచించారు. ముసలమ్మ గుట్ట శివాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ జాతర ఏర్పాట్లు ఇప్పటికే వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. భక్తులకు తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, రవాణా వంటి అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు, కమిటీ సభ్యులు కలిసి జాతరను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముసలమ్మ గుట్ట శివాలయం జాతరను భక్తిశ్రద్ధలతో నిర్వహించి విజయవంతం చేయాలని గ్రామస్తులు కోరారు.

## మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** 2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం ఎల్లారెడ్డి మున్సిపాలిటీ లో తహసిల్దార్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు . ఈ సందర్భంగా జిల్లాలోని ఎల్లారెడ్డి మున్సిపాలిటీ లో మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందనీ, ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాలో పోలింగ్ 100 శాతం నమోదు కావాలని ఆకాంక్షించారు.

## 14 నుండి కర్ణాటకలో సఖి మహిళా ఆటో రిక్షా సేవ..!




**ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** బెంగళూరు ఫిబ్రవరి 14, 2026 నుండి మహిళా ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా మహిళా డ్రైవర్లు నడుపుతున్న (పురుష రైడర్లకు అనుమతి లేదు) 'సఖి' అనే మార్గదర్శక మహిళా ఆటో-రిక్షా సేవను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తోంది. ప్రజా రవాణాలో వేధింపులపై పెరుగుతున్న ఆందోళనల మధ్య భద్రత, సౌకర్యం మరియు సాధికారతను పెంచడానికి ఇది ప్రత్యేకంగా మహిళా ప్రయాణీకుల కోసం ఉద్దేశించబడింది. అసురక్షిత రైడ్‌లతో తన స్వంత అనుభవాల తర్వాత కృష్ణవి పరేఖ్ స్థాపించిన రైడ్-హెయిలింగ్ ప్లాట్‌ఫామ్ జనవరిలో ఒక విజయవంతమైన పైలట్‌ను వారంలో దాదాపు 17 ట్రిప్పులతో పూర్తి చేసింది మరియు భవిష్యత్తులో ట్రాన్స్ మహిళలను చేర్చాలనే ప్రణాళికలతో దాదాపు 50 మంది శిక్షణ పొందిన మహిళా డ్రైవర్లను (21-40 సంవత్సరాల వయస్సు గల ముందస్తు అనుభవంతో) చేర్చుకుంది. ఇది స్థిర ఛార్జీలను కలిగి ఉంది - మొదటి 2 కి.మీ.కు కనీసం ?50 మరియు అదనపు కి.మీ.కు ?20, ప్రారంభంలో ఉదయం 6 గంటల నుండి అర్ధరాత్రి వరకు పనిచేస్తుంది (డిమాండ్ ఆధారంగా 24/7 వరకు విస్తరించే అవకాశం ఉంది), మరియు వెబ్ యాప్ మరియు వాట్సాప్ ద్వారా బుకింగ్‌లు అందుబాటులో ఉన్నాయి.

## క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ఎస్పీ స్నేహ మెహ్రా ప్రత్యేక దృష్టి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు





**వికారాబాద్ . ఫిబ్రవరి 11 . (అఖండ భూమి న్యూస్ ):** జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ వికారాబాద్ పట్టణంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పట్టణంలోని కొత్తగాడి మరియు అల్లంపల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను స్వయంగా సందర్శించి అక్కడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాలు, సిబ్బంది విధులు తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో ఓటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉంటుందని, ప్రజలు, రాజకీయ నాయకులు, అధికారులు తప్పనిసరిగా ఎంసీసీ నిబంధనలు పాటించాలని ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజలు సహకరిస్తే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పూర్తి అవుతాయని ఆమె పేర్కొన్నారు.

## మహబూబ్‌నగర్ కార్పొరేషన్ ఎన్నికలు: పోలింగ్ కేంద్రాలపై ఎస్పీ డి. జానకి ఆకస్మిక తనిఖీలు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు







**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. టీచర్స్ కాలనీ బ్రిలియంట్ స్కూల్, ఠాగూర్ స్కూల్, గాంధీ రోడ్ స్కూల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ అక్కడి బందోబస్తు ఏర్పాట్లు, పోలీసు సిబ్బంది విధుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, ఓటర్లకు సౌకర్యంగా క్యూలైన్ నిర్వహణ తదితర అంశాలను ఎస్పీ సమగ్రంగా పరిశీలించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని అక్కడి అధికారులకు, పోలీసు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని ఎస్పీ తెలిపారు. సీఐలు, డీఎస్పీల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్సులు, ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్సులు సమన్వయంతో విధులు నిర్వర్తిస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని పేర్కొన్నారు. అదనంగా రూట్ మొబైల్ బృందాలు పట్టణంలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నాయని వివరించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ డి. జానకి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పోలీసులు పూర్తిస్థాయి అప్రమత్తతతో విధులు నిర్వహిస్తారని ఆమె స్పష్టం చేశారు.

## సీఎం కప్ కామారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ ఫైనల్ విన్నర్ మాన్యశ్రీ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** సీఎం కప్ లో భాగంగా కామారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో కుమారి గందే మాన్యశ్రీ ప్రశాంత్ అద్భుత ప్రతిభని ప్రదర్శించి ప్రథమ విజేతగా నిలిచిందని, కామారెడ్డి జిల్లా సింగిల్స్ అండర్-19 బాలికల విభాగం, మిక్సడ్ డబుల్స్ విజేతగా రాష్ట్ర స్థాయి సీఎం కప్ కి ఎన్నికైందని కామారెడ్డి బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోచ్ సందీప్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీఆర్ స్కూల్ యాజమాన్య, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు జ్యోత్స్న ప్రశాంత్ తదితరులు అభినందించారు.ద

## రబి సీజన్లో రైతులు పంటలు నమోదు చేయించుకోవాలి వ్యవసాయ అధికారి సంగమేశ్వర్ రెడ్డి




**త్రిపురాంతకం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** ఈ రోజు త్రిపురాంతకం మండలం గణపవరం మరియు ఎండురివారి పాలెం గ్రామం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి. సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 20 వ తారీకు పంట నమోదు కు చివరి తేదీ అని తెలిపారు కావున రైతులు అందరు రబీ సీజన్ లో పంటనమోదు చేయించుకోవాలి ని తెలిపారు ఈ సారి రైతులే ఏపీ. ఏఐ.ఎం.ఎస్ 2.0 యాప్ ను ప్లే స్టోర్ నందు డౌన్లోడ్ చేసుకొని రైతు లాగిన్ లో లాగిన్ అయ్యి రైతులే స్వయంగా పంట నమోదు చేసుకోవాలి అని సూచించారు మరియు రైతులందరు కూడా రైతు ఐడి, (భూ ఆధార్ ) తప్పకుండా చేయించుకోవాలని తెలిపారు.సంక్షేమ పథకాల జీవనాడి -రైతు ఐడి, అని తెలియచేసారు, అదే విధంగా గ్రామంలోని పత్తి, మినుము పంటలను సందర్శించి, పంటలోని తెగుళు ,, పురుగులు వాటి ప్రభావం పై ఎటువంటి చర్యలు, జాగర్తలు తీసుకోవాలో రైతులకు తెలియచేసారు.అదే విధముగా పత్తిలో రసం పీల్చు పురుగులు, తెల్ల దోమ, పెను బంకా మరియు పచదోమ పురుగులుఉధృతి కనిపించంచటం జరిగింది, రసం పిలుచు పురుగు నివారణకు కాన్ఫిడర్, ఫ్లైడ్ లేదా ఉలాల మందులను పిచికారి చేసుకోవాలని అని సూచించరు. ఈ కార్యక్రమం లో రైతులు, గ్రామం పెద్దలు అదేవిధంగా గ్రామ వ్యవసాయం సహాయకులు చిన్న మస్తాన్ నాయక్,వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మె ఫిబ్రవరి 12 తేదీన జయప్రదం చేయండి..!!

సి.పి.ఎం(ఎం) పార్టీ,వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** మన దేశం ప్రధాన మంత్రి నరేంద్ర.మోడీ విధానాలకు వ్యతిరేకంగా నందికొట్కూరులో జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు,కర్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలి.అని కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరావు పిలుపునిచ్చారు.బుధవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరావు,మండల కార్యదర్శి సి.నాగన్న అధ్యక్షులు కొంగర.వెంకటేశ్వర్లు,కొంగర.లక్ష్మన్న కే.మద్దిలేటి,రైతు సంఘం మండల అధ్యక్షుడు తారేష్,అయ్యన్న నందికొట్కూరు మండలంలోని బొల్లవరం,దామగట్ల,కొణిదెల,బ్రాహ్మణకొట్కూరు ,వడ్డెమాను,మల్యాల,బిజినవేముల,కరపత్రాలు విస్తృతంగా పంచి గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎం.నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర.మోడీ ప్రభుత్వం భారతదేశాన్ని అమెరికా సామ్రాజ్యవాదానికి తాకట్టు పెట్టాడని వాటి ఫలితంగా వ్యవసారంగం సంక్షోభంలోకి వెళ్లిందన్నారు.పెట్టుబడిదారు ప్రయోజనాల కోసం ఉద్యోగ కార్మికులను బానిసలుగా మార్చేందుకు ప్రాణ త్యాగాలతో పోరాడే సాధించుకున్న 29 చట్టాలను పెట్టుబడి దారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చారు.అని వారు ఆరోపించారు.8 గంటల నుండి 12 గంటల పని విధానాన్ని మార్చడం జరిగిందన్నారు.స్కీం వర్కర్స్ కు 26000 వేతనం ఇవ్వాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి.అని దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా నందికొట్కూరులో ఉదయం 10 గంటలకు కొత్త బస్టాండ్ నుండి ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని,కావున కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి,సాజిదాబి,ప్రజా సంఘాల నాయకులు రంగస్వామి,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు



**త్రిపురాంతకం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకేశ్వర స్వామి మహాశివరాత్రి ఏర్పాట్లు యుద్ధ ప్రాతికపై పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ త్రిపురాంత కేశ్వర స్వామి ఆల యానికి చేరుకుని ఏర్పాట్లను పరిశీలించారు. బస్సుల నిలుపు స్థలం, ఆలయ కొండమీద శుభ్రత, వంటి రోడ్డుమార్గా లను ఏర్పాట్లు పరి శీలించితగిన సూచ నలు చేశారు. రెండు రోజుల్లో మహా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానుండగా 50 శాతం పనులు కూడా పూర్తి కాలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయం పరిసరాల ను పరిశీలించిన స్వామి ఆలయం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివిధ శాఖల అధికారులకు సూచనలు చేశారు. దర్శనం లైన్లో ఖచ్చితంగా నియమా లు పాటించాల న్నారు. ప్రోటో కాల్ ఉన్నవారిని మాత్రమే వీఐపీలుగాగుర్తించా లని తెలిపారు.అన్ని శాఖల సిబ్బంది మొబైల్ నెంబర్లు అందుబాటులో ఉంచుకుని త్రాగు నీరు, లైటింగ్, కుర్చీలు, వంటి ఏర్పాట్లను చేయాల న్నారు. ఎన్ఎస్పి కెనాల్ నుంచి అమ్మవారి గుడి వరకు సిబ్బందిని కేటా యించుకుని ఆదేశా లు ఇవ్వాలన్నారు. మెట్లమార్గంలో దుమ్ము లేకుండా దశలవారీగా నీరు చల్లాలని,ఆర్ అండ్ బి అధికారులు రోడ్ల గుంతలను పూడ్చాల న్నారు. ఈ మహా శివరాత్రి ఏర్పాటుకు మార్కాపురం గిద్దలూ రు వైపాలెం ఒంగోలు డిపోల నుంచి 20 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు జేసీ కి వివరించారు. పార్కింగ్, టాయిలెట్స్ పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. 14 వ తేదీ నుంచి 16 వ తేది వరకు ప్రతి రోజు 2వేల మందికి భోజన ఏర్పాట్లు చేయాలని ఆదే శించారు. ఉద్యోగు లందరూ ఐడి కార్డుతో హాజరు కావాలని, ఎన్ఎస్పి కెనాల్ స్నానాల దగ్గర పోలీసులు జాగ్రత్తగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, డిఎస్పి పి నాగరాజు , డీఎంహెచ్ వాణిశ్రీ, ఎన్.ఎస్.పి డీఇఇ విజయలక్ష్మి, ఇతర అన్నీ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళా రంగానికి పుట్టిల్లు చిలకలూరిపేట. ప్రత్తిపాటి

అంతర్జాతీయ నాటకాలు, కళాకారుల్ని ఏపీకి తీసుకొచ్చేందుకు తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం అధ్యక్షులు ముత్తవరపు సురేశ్ బాబు తీవ్రంగా శ్రమించారు.

యడ్లపాడు వేదిక ఆధ్వర్యంలో ముగింపు ర్యాలీలో పాల్గొన్న మాజీమంత్రి.







**చిలకలూరిపేట ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** నాటకాలకు నంది అవార్డులు ఇవ్వాలన్న ఆలోచన చేసి, నాటకరంగాన్ని, కళాకారుల్ని ప్రోత్సహించే దిశగా నిర్ణయం తీసుకున్న ప్రజా నాయకుడు చంద్రబాబు అని, అదే విధంగా కందుకూరి కళారత్న పురస్కారాల ప్రదానం కూడా టీడీపీ ప్రభుత్వంలోనే ప్రారంభించడం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.గుంటూరులోని శ్రీ వేంకటేశ్వర విజ్ఞానమందిరంలో గత ఐదు రోజులుగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా -- ఢిల్లీ వేదిక వారి సారథ్యంలో, తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం -- యడ్లపాడు వారి ఆధ్వర్యంలో భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవానికి ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఢిల్లీ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, యడ్లపాడు వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఉత్సవాలు చివర రోజు సందర్భంగా భారీ కళా ప్రదర్శన ర్యాలీ విజ్ఞాన మందిరం పరిసర ప్రధాన వీధుల్లో వందలాది మంది కళాకారులు, విద్యార్థులతో కలిసి ప్రత్తిపాటి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక పోటీలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. వివిధ పాఠశాలలు, కళాశాలలు, అకాడమీలకు చెందిన విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు భారతీయ సంస్కృతికి అద్దం పట్టాయి.

**నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా విభాగం ఏపీలో ఏర్పాటుకు సన్నాహాలు**

నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా విభాగం రాష్ట్రంలో ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ సహకారంతో ఈ విభాగానికి కొంత స్థలం, సొంత భవనం మంజూరయ్యేలా చూస్తానని ప్రత్తిపాటి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రాష్ట్ర నాటక అకాడమీ సంస్థ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ తలుచుకుంటే, ఈ ఆలోచన వెంటనే కార్యరూపం దాల్చుతుందని ప్రత్తిపాటి చెప్పారు. కళా రంగానికి పుట్టినిల్లు చిలకలూరిపేట అని, ఆ ప్రాంతంలో ఇప్పటికీ నాటకాలు, కళలకు లభిస్తున్నఆదరణ రాష్ట్రంలో మరెక్కడా ఉండదని ప్రత్తిపాటి చెప్పారు.

**కళాకారులు ప్రదర్శనల్ని ప్రజలకు చేరువ చేయాలి...**

సోషల్ మీడియా ప్రభావంతో నాటక రంగం పట్ల నానాటికీ ప్రజల్లో ఆదరణ తగ్గుతోందని, మారుతున్న కాలానికి అనుగుణంగా కళాకారులు కూడా వినూత్న ఆలోచనలతో తమ ప్రదర్శనల్ని ప్రజలకు చేరువ చేయాలని ప్రత్తిపాటి సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి కొంత ఆర్థిక సహాయం చేసిందని, కానీ ఆ నిధులు సరిపోక, ముత్తవరపు సురేశ్ బాబు తన సొంత నిధులతో ఈ కార్యక్రమం విజయవంతానికి చేయూత అందించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అంతర్జాతీయ నాటక సమాజాన్ని ఏపీకి తీసుకురావడంలో తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం అధ్యక్షులు ముత్తవరపు సురేశ్ బాబు ఎంతో కృషి చేశారని, విదేశీ కళాకారుల్ని రాష్ట్రానికి తీసుకొచ్చి, అంతర్జాతీయ స్థాయిలో ఏపీ ఖ్యాతి పెంచారని, ఇందుకోసం ఆయన 6 నెలలుగా శ్రమిస్తున్నారని ప్రత్తిపాటి ప్రశంసించారు. సురేశ్ బాబు నాటకాలపై మక్కువతో తన కుటుంబంతో కూడా ఎక్కువ సమయం గడపలేకపోతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదికపై గుమ్మడి గోపాలకృష్ణ, డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు, కందిమల్ల సాంబశివరావు, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, పాండురంగారావు, దండా గోపి, వివిధ కాలపరిషత్ నిర్వాహకులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కర్షక ఐక్యంతో జరుగుదేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపు




**గోకవరం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిషన్ మోర్చ ఆల్ ఇండియా కమిటీల ఆధ్వర్యంలో రేపు అనగా ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోకవరం మండలం కామరాజుపేట పంచాయితీ పరిధి, శివరామపట్నం గ్రామంలో ఏపీఆర్సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు నేతృత్వంలో విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఉపాధి అవకాశాలు కరువై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రవాణా , పారిశ్రామిక రంగానికి మూలమైన వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టి వేయబడిందన్నారు. కేంద్రంలోని మోడీ, అమిత్ షా ల నాయకత్వంలోని బి.జె.పి ప్రభుత్వం కార్మిక, రైతాంగ ,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని ,ఈ దేశ సంపదలను, ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ ,విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతున్నారని విమర్శించారు, గ్రామీణ ప్రాంతాల్లో అరకొర అమలు చేస్తున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ చట్టాన్ని మార్చారని అన్నారు. కొత్త చట్టాన్ని రద్దుచేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని, 200 రోజులు పని కల్పించి, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని , కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధనకై జరుగుతున్న సార్వత్రిక సమ్మె సందర్భంగా 12వ తేదీన జరుగు మండల, డివిజన్, జిల్లా, పట్టణ మరియు నగరాల్లో జరుగు నిరసన ప్రదర్శన కార్యక్రమాలలో ప్రజలు, ,ప్రజాస్వామ్యవాదులు, కార్మికులు, కర్షకులు, యువకులు, పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో జి. బాబు, జోకా పెద్ద, తోలేటి అర్జున్ తదితరులు నాయకత్వం ఉంచారు.

# పాస్టర్స్ యూనియన్ కి గుర్తింపు కార్డుల బహుకరణ







**దోర్నాల ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ అసోసియేషన్ యొక్క మంత్లీ మీటింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుట్టి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో సుందరయ్య కాలనీ లోని చర్చ్ ఆఫ్ ప్రేయర్ నందు ఘనముగా దేవునికి మహిమకరముగ జరిగింది. ఈ సహవాస కూడికకు మార్కాపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ నందిగశీ ఫ్రాంక్లిన్ ఎఫ్రాయిము గారు ముఖ్య అతిథిగా విచ్చేసి పాస్టర్స్ ను ఉద్దేశించి సేవకులు నిబద్ధత, క్రమశిక్షణ, అంకిత భావం తప్పక కలిగివుండాలి అని బోధించడం జరిగింది. క్రైస్ట్ చర్చ్ సంఘ కాపరి అగస్టిన్ గారు మాట్లాడుతూ సేవకుడు ఐక్యత కలిగిఉంటే సమాజానికి దేవుని వలన ఎంతో మేలు చేయగలము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ సన్నేపోగు సుందర్ రాజు గారు,ఎర్రగొండపాలెం నియోజకవర్గ జనరల్ సెక్రటరీ చాట్ల గంగయ్య గారు,మార్కాపురం నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ పులుకూరి ఆండ్రూస్ గారు, సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ సింగా రాజేష్ గారు పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్స్ అసోసియేషన్ ను ఉద్దేశించి గ్రీటింగ్స్ తెలియజేసి అసోసియేషన్ లోని 40 మంది సేవకులకు గుర్తింపు కార్డులు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమముకు ముఖ్య అతిథిగా విచ్చేసిన దోర్నాల మండల వైయస్సార్ కాంగ్రెస్ మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి గారు మాట్లాడుతూ పాస్టర్స్ అందరూ ప్రజలకు మంచి సేవ చేస్తూ ప్రేమానురాగాలు కలిగి జీవించాలని తెలియజేసి అసోసియేషన్ యొక్క గుర్తింపు కార్డులను ఆవిష్కరించి కొంతమంది సేవకులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ గౌరవ అధ్యక్షులు రెవరెండ్ సింగా యేసుదానం,వైస్ ప్రెసిడెంట్ చాట్ల ఇర్మియా, యూనియన్ జనరల్ సెక్రెటరీ పాస్టర్ మేడిపల్లి అశోక్ కుమార్ , జాయింట్ సెక్రటరీ బరిగల ప్రసాద రావు , ట్రెజరర్ రెవరెండ్ ఎలకపాటి రాజ్ ప్రసన్న ,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చాట్ల రాజు , అడ్వైజర్ బేతం యోహాన్ మరియు అసోసియేషన్ పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే నెహ్రూ చొరవతో భూపతి పాలెం పాఠశాలకు నిరంతరం కరెంటు సరఫరా



**గోకవరం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల భూపతిపాలెం నందు గత కొన్ని సంవత్సరాలుగా నెలకొని ఉన్న విద్యుత్ సమస్యని జగ్గంపేట శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ చొరవతో శాశ్వతంగా, అంతరాయం లేని విద్యుత్తును అందించడం జరుగుతుంది. ఈ సమస్యని గోకవరం లో ఎమ్మెల్యే శ్రీ జ్యోతుల నెహ్రూ నిర్వహించిన ప్రజాదర్బార్లో ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల భూపతిపాలెం స్కూల్ చైర్మన్ అయిన శ్రీ గల్లా రాము మరియు వైస్ చైర్మన్ అయిన శ్రీ అందే రాజీవ్ గారు లేవనెత్తి లికిత పూర్వకంగా ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లడంతో ఈ సమస్యకి శాశ్వత పరిష్కారాన్ని శ్రీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు చూపించడం జరిగింది. కనుక పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ సోమ సత్య శేఖర్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు మరియు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు అందరూ కూడా ఎమ్మెల్యే శ్రీ జ్యోతుల నెహ్రూ కి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము.

## కరాసు సూర్య కుమారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



**గోకవరం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** గోకవరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన రాజ్ టీవీ విలేఖరి కరాసు శివ మాతృమూర్తి కరాసు సూర్య కుమారి అకాల మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు గోకవరంలో వారి ఇంటికి చేరుకుని సూర్య కుమారి మృతి పట్ల సూర్య కుమారి కుటుంబ సభ్యులకు తమ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో కరాసు లక్ష్మణరావు సుంకర రమణ తుమ్మల చిన్నబ్బు త ది తరులు పాల్గొన్నారు.

# ఘన చరిత్ర సాక్షిగా రంపలో
# మహాశివరాత్రి మహోత్సవాలు

భక్తుల రాకకు భారీ ఏర్పాట్లు

అధికారుల సమగ్ర సమీక్ష





**రంపచోడవరం, ప్రతినిధి కుమార్ ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా కేంద్రానికి సమీపంలోని రంప గ్రామం మరోసారి ఆధ్యాత్మికోత్సాహంతో కళకళలాడుతోంది. 12వ శతాబ్దంలో చోళుల కాలంలో నాగవంశీయులచే ప్రతిష్ఠించబడిన శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏడు శతాబ్దాల చరిత్రను మోస్తున్న ఈ ప్రాచీన శైవక్షేత్రం జిల్లాలోనే అత్యంత ప్రాముఖ్యత గల దేవాలయంగా గుర్తింపు పొందింది.

**కొండపైకి మెట్లదారి... జలపాతం వరకు అభివృద్ధి పనులు**

రంప జలపాతం వరకు ఉన్న కొండ మార్గాన్ని అభివృద్ధి చేస్తూ మెట్లదారి నిర్మాణం, భద్రతా సైడ్ గ్రిల్స్ ఏర్పాటు, పరిసరాల శుభ్రత వంటి పనులు వేగవంతంగా సాగుతున్నాయి. అటవీశాఖ ఆధ్వర్యంలో భద్రతా చర్యలు చేపడుతున్నారు. కొండపై స్నానానంతరం దుస్తులు మార్చుకునే గదులు, తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు కల్పిస్తున్నారు.

**అధికారుల విస్తృత పర్యటన**

ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించేందుకు డీఎస్పీ సాయి ప్రశాంత్, తహసీల్దార్ బాలాజీ, ఎంపీడీవో ప్రసాద్, రంప పంచాయతీ కార్యదర్శి సంతోష్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు, సబ్‌ఇన్స్పెక్టర్ వెంకట్రావు, ఫైర్ ఆఫీసర్ బాలుదొర, ధర్మప్రచార భక్త మండలి సమన్వయకర్త నల్లమిల్లి వెంకటరామారెడ్డి తదితరులు స్థలాన్ని సందర్శించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్ల ద్వారా దర్శనాన్ని క్రమబద్ధీకరించాలని, వాలంటీర్లను నియమించాలని సూచించారు. వాహన పార్కింగ్, రవాణా, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. రంప చరిత్ర, ఆధ్యాత్మికత, విప్లవ గాథల నిలయం

**నాగవంశీయుల ప్రతిష్ఠ**

చరిత్రకారుల ప్రకారం నాగవంశీయులు తమ పరాజయాలకు వాస్తుదోషాలే కారణమని భావించి ఈ అరణ్య ప్రాంతంలో శివాలయాలను నిర్మించి నాగప్రతిమలు, శివలింగాలు ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం ఆధ్యాత్మిక క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది.



**వాస్తుదోష నివారణ క్షేత్రం**

రంప శివుడిని దర్శిస్తే వాస్తుదోషాలు నివృత్తి అవుతాయని విశ్వాసం ఉంది. ఒడిశా, మధ్యప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచీ భక్తులు ఇక్కడికి తరలివస్తారు.

**రామభూపతి గాథ**

సుమారు 150 ఏళ్ల క్రితం అడవిలో జన్మించిన ఓ శిశువు నాగవంశీయుల సంరక్షణలో పెరిగి రామభూపతిగా రాజ్యభారాన్ని చేపట్టినట్లు స్థానిక చరిత్ర చెబుతోంది. అనంతరం బ్రిటిష్ పాలనలో జరిగిన సంఘటనలు రంప చరిత్రలో కీలక ఘట్టాలుగా నిలిచాయి.

**అల్లూరి పోరాటానికి వేదిక**

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విప్లవ పోరాటాలకు రంప ప్రాంతం కేంద్రబిందువైంది. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం ఈ నేలకే ప్రత్యేక గౌరవాన్ని తీసుకొచ్చింది.

**భక్తి, ప్రకృతి, చరిత్ర కలిసిన పుణ్యక్షేత్రం**

కొండపై జలపాతం సోయగాలు, పురాతన శిలా విగ్రహాలు, నాగప్రతిమలు, శివలింగాలు భక్తులను ఆకర్షిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా రంప పర్యాటక కేంద్రముగాను అభివృద్ధి చెందుతోంది. మహాశివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ఘన చరిత్రను మోస్తూ, ఆధ్యాత్మిక కాంతిని విరజిమ్ముతున్న రంపలో మహాశివరాత్రి మహోత్సవాలు ఈసారి మరింత వైభవంగా జరగనున్నాయి.

## బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలి

సి డి పి ఐ దేవ మణి పిలుపు.



**కొయ్యూరు, అల్లూరు జిల్లా ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలో ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఆయా గ్రామాల ప్రజలతో బాల్య వివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి పరిస్థితిల్లో అలాంటి చట్ట వ్యతిరేకమైన వాటినీ ప్రోత్సహించి లేనిపోని అనర్థాలు కొని తెచ్చుకోరాధని కొయ్యూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి దేవమణి అన్నారు. కొయ్యూరు మండలం మారుమూల నున్న మఠం భీమవరం, పోతవరం, చిడీకోట,వాలుగూడెం, చిలకపాలెం గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో సీడీపీవో దేవమణి ఆధ్వర్యంలో బుదవారం పర్యటించి బాల్య వివాహాల నేరం వాటిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా వీటిపై విష్ఫృత ప్రచారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టవాల్సిన విధి విధానాలను ఖచ్చితంగా పాటించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ విజయలక్ష్మి, కనక మహాలక్ష్మి,బి పి సి సోమశేఖర్ కార్యకర్తలు పాల్గొన్నారు.


## మెడ్ ప్లస్ ఫార్మశీతో ప్రజలకు అందుబాటులో నాణ్యమైన మందులు






**శంఖవరం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఫార్మశీ మందులను మెడ్ ప్లస్ ఫార్మశీ అందుబాటులోకి తెస్తుందని మెడ్ ప్లస్ జిల్లా మేనేజర్ లక్ష్మణ్ తెలిపారు. మండల కేంద్రం శంఖవరంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడ్ ప్లస్ ఫార్మశీ ఫ్రాంఛైజీ పొందిన హీల్ ఫార్మశీ బ్రాంచిని ప్రముఖ ఐరన్ షాపు యజమాని కుసుమంచి సీతారామాంజనేయులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మెడ్ ప్లస్ ప్రతినిధులు లక్ష్మణ్, సూపర్వైజర్ రహీమ్ ముఖ్య అతిధులుగా హాజరుకాగా, వీరికి హీల్ ఫార్మశీ యజమాని శ్రావణి స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా జిల్లా మేనేజర్ లక్ష్మణ్ మాట్లాడుతూ తమ మెడ్ ప్లస్ సంస్థ ఫార్మశీ ఉత్పత్తులను ప్రజలకు తగ్గింపు ధరలకు అందిస్తూ, ప్రజల ముంగిటకే అందించే లక్ష్యంతో తమ సంస్థ పనిచేస్తుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బైరా రాంబాబు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జనసైనికుడు కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మలపల్లి



**గోకవరం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం తంటికొండ గ్రామం లో జనసేన కార్యకర్త మారిశెట్టి స్వామి గారి తండ్రి మారిశెట్టి బాబురావు ఇటీవలే స్వర్గస్తులయ్యారు. ఈ రోజు వారి స్వగృహం లో నిర్వహించిన దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు మిర్యాల గాంధీ, తంటికొండ జనసేన అధ్యక్షులు తోట వీరబాబు,బదిరెడ్డి దామోదర్, మెడిపూడి అయ్యప్ప, ఎలుగుబంటి ఫణి, పాలపర్తి ప్రసాద్, ఒంగురు దుర్గాప్రసాద్, మారిశెట్టి శ్రీను, మల్లా అప్పాజీ, మల్లా అబ్బు, మారిశెట్టి చిన్నబాబు, మారిశెట్టి నాగేశ్వరావు మాస్టారు,మాదారపు వీరబాబు, కొలమూరి బుజ్జి, గంధం వంశీ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం

మండల అధ్యక్షుడు "గూడెం లక్ష్మణ్ "



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయమే లక్ష్యంగా కృషి చేయాలని అరకు పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర జానపద కలలు సృజనాత్మక అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య పిలుపునిచ్చారని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గూడెం లక్ష్మణ్ తెలిపారు బుధవారం పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో ఐదు మండలాల జనసేన పార్టీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఏ విధంగా సమన్యాయం చేసుకోవాలో చర్చించడం జరిగిందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఐదు మండలాలకు నూతన కమిటీలను నియమించడం జరుగుతుందని తెలిపారు ముఖ్యంగా కొయ్యూరు మండలంలో పర్యటించి పార్టీ ని బలోపేతం చేసేందుకు చర్యలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు సిగ్గే భావన సాయి జయంతి మండల ప్రధాన కార్యదర్శి గూడెపు శేషబాబు మండల ఉపాధ్యక్షుడు పొట్టిక రాంప్రసాద్ మంప పంచాయతీ అధ్యక్షుడు కాటం నాగేంద్రబాబు బకులూరు అధ్యక్షుడు కూడా నవీన్ వెలగల పాలెం అధ్యక్షుడు కుర్ర రాజు రాజేంద్రపాలెం అధ్యక్షుడు పీతా సుదీర్ బాబు జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆశ్రమ పాఠశాలలో భోధన, బోజన సౌకర్యాలను మెరుగుపర్చండి

పాడేరు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్య అదేశాలు.





**కొయ్యూరు, అల్లూరు జిల్లా ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలో ఉన్న అన్ని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు భోధన, భోజన సదుపాయాలను సక్రమంగా అందించటంతో పాటు రానున్న పది లో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రధానోపాధ్యాయులు సబ్జెక్టు టీచర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పాడేరు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్య ఆదేశించారు. కొయ్యూరు మండలం లో అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్య, మండల హాస్టల్ వెల్ఫేర్ ఏటిడబ్ల్యూ ఓ క్రాంతికుమార్ లు బుదవారం శరభన్నపాలెం, బాలుర, పేద మాకవరం బాలికల పాఠశాలతో పాటు కొయ్యూరు సి హెచ్ స్కూల్ ఒన్ పాఠశాలలను అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్య ఏటిడబ్ల్యూ ఓ సందర్శించి ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు అందించే పాఠలను, భోధన తీరును పరిశీలించారు. అనంతరం బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులచే పాఠలను చదివించి పరిలించారు. పాఠశాలలో భోధన తీరును మరింత పెరుగుపరచాలని తెలిపారు. శరభన్నపాలెం పాఠశాలలో పది తరగతి విద్యార్థులకు ఎటువంటి మాస్ కాపీయింగ్ కు చోటు లేకుండా తయారు చేయాలన్నారు. కొయ్యూరు సి హెచ్ స్కూల్ ఒన్ పాఠశాలను సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్ ఇక్కడ విద్యార్థులతో ముచ్చటించి స్టడినీ మరింత పదును పెట్టి విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని ఆయన ఆదేశించారు. అనంతరం ఇక్కడ పాఠశాలలో విద్యార్థులతో కలిసి అసిస్టెంట్ కలెక్టర్ మరియూ ఏటిడబ్ల్యూ ఓ క్రాంతి కుమార్ లు భోజనం చేసి భోజన సదుపాయం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పది లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని ఇందుకోసం సబ్జెక్టు టీచర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఈ అసిస్టెంట్ కలెక్టర్ సందర్శన లో హెచ్ ఏం లు శ్రీనివాసరావు,అప్పలనాయుడు, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మె ఫిబ్రవరి 12 వ తేది జయప్రదం చేయండి..!!

సి.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ పిలుపు..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు విస్తృత మద్దతు ఇవ్వాలని నందికొట్కూరు ఎస్బిఐ.ఏ.డి.బి యూనియన్ బ్యాంక్ ఆంధ్ర ప్రగతి బ్యాంక్ మేనేజర్ లకు వినతి పత్రం ఇచ్చిన సి.పి.ఐ (ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు,కాటేపోగు.సామన్న అనంతరం వారు మాట్లాడుతూ నందికొట్కూరులో మహా ర్యాలీకి పిలుపు,దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12వ తేదీ శుక్రవారం నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏ.ఐ.సీ.సీ.టి.యు,కిసాన్ మహాసభ,ఐ.ఎఫ్టి.యు రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు పిలుపునిచ్చారు.ఈ మేరకు జిల్లా నాయకులు పిక్కిలి.వెంకటేశ్వర్లు,పి.మజ్జిద్ మియా మాట్లాడుతూ సమ్మెకు ప్రభుత్వ,ప్రైవేటు రంగాలకు చెందిన పలు విభాగాల అధికారులు,సిబ్బంది మద్దతు తెలుపుతున్నారని తెలిపారు.సమ్మెలో పాల్గొననున్న వర్గాలు ప్రభుత్వ ఉప్రైవేటు బ్యాంకుల సిబ్బంది ఎస్బిఐ,యూనియన్ బ్యాంక్,ఆంధ్ర ప్రగతి,ఇండియన్ బ్యాంక్ అధికారులు సొసైటీ ఉఫైనాన్స్ బ్యాంక్ ఉద్యోగులు మున్సిపల్ వర్కర్స్ కాంట్రాక్ట్ ఉఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సచివాలయ సిబ్బంది అంగన్వాడి,ఆశా కార్యకర్తలు మధ్యాహ్న భోజన కార్మికులు ఆటో కార్మికులు భవన నిర్మాణ కార్మికులు.వారు వెల్లడించిన వివరాల ప్రకారం,రేపు ఉదయం 10 గంటలకు నందికొట్కూరు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద నుండి మహా ప్రదర్శన ర్యాలీ ప్రారంభమై,కొత్త బస్టాండ్,మిడుతూరు రోడ్డు సర్కిల్,ఆత్మకూరు రోడ్డు సర్కిల్ మీదుగా సాగనుంది.ఈ ర్యాలీలో అన్ని వర్గాల ప్రజలు,కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.సమ్మె ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి బలమైన సందేశం వెళ్లాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో మొదటిరోజు పాల్గొన్న జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ






**కాకినాడ జిల్లా జగ్గంపేట, అమరావతి ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ శాసనసభ శీతాకాల సమావేశాలు ఫిబ్రవరి 11వ తేదీ బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలకు జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. అసెంబ్లీ లాబీలో పలూరి ఎమ్మెల్యేలు, మంత్రులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మూడు రోజులపాటు ఆయన స్వగ్రామం ఇర్రిపాకలో నిర్వహించిన శ్రీనివాస కళ్యాణం, సత్యదేవుడు కళ్యాణం, శివపార్వతుల కళ్యాణం విజయవంతంగా అంగరంగ వైభవంగా నిర్వహించినందుకు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మార్చి 7 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించింది. ఈనెల 14న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. మహా శివరాత్రి సందర్భంగా 15,16 తేదీలో సెలవు ప్రకటించారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కు 10 లక్షల విరాళం అందించిన లలిత ఎంటర్ప్రైజెస్ అధినేతలు మట్టే సత్యప్రసాద్, మట్టేశ్రీనివాస్





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** పెద్దాపురం పట్టణానికి చెందిన లలిత ఎంటర్ప్రైజెస్ అధినేతలు మట్టే సత్య ప్రసాద్, మట్టి శ్రీనివాస్, యువ పారిశ్రామికవేత్త మట్టే ఆదేశ్ బాబుకలిసి అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కు 10 లక్షల రూపాయలు విరాళం ప్రకటించి బుధవారం రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దొండి రాకేష్, డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) కు 10 లక్షల రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాకేష్, డైరెక్టర్ కొత్త కొండబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల నిరాహారదీక్ష గుర్తుగా ప్రజా రాజధాని అమరావతిలో ఆరు ఎకరాల ఎనిమిది సెంట్ల స్థలంలో 58 అడుగుల కాంస్య విగ్రహ నిర్మాణం జరుగుతున్నదని స్మృతి వనం, ఆడిటోరియం, మినీ థియేటర్, మ్యూజియం ముఖ్యమంత్రి చంద్రబాబు మార్చి 16 2026 నాటికి ఫేస్ 1 నిర్మాణం పూర్తి చేసేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నారని అన్నారు. పెనుగొండ ను వాసవి పెనుగొండ మార్చడమే కాకుండా ఆర్యవైశ్య కులదేవత వాసవి మాత ఆత్మార్పణచేసుకున్న రోజును అధికారికంగా ప్రకటించటం కూడా హర్షణీయమని రాష్ట్రంలో ఆర్యవైశ్యులను గుర్తించి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న కూటమి ప్రభుత్వ పెద్దలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పురందరేశ్వరి, నారా లోకేసులతోపాటు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## త్రిపురాంతకం, శ్రీశైలం వెళ్లే భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలి.



దోర్నాల ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్): జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు దోర్నాల.11-2-26. మహా శివరాత్రి సందర్భంగా శ్రీశైలం, దోర్నాలకు వెళ్లే భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసు లు అధికారులను ఆదేశించారు. బుధవారం పెద్ద దోర్నాలలోని ఎం.పి.డి.ఓ కార్యాల యంలో పోలీస్, రెవిన్యూ, పంచాయ తీ రాజ్, ఆర్ఁ బి, తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ దోర్నాల, శ్రీశైలం 40 కిలోమీటర్ల పరిధిలో ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకొని దోర్నాల లో ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకో వాలన్నారు. వాహనాల పార్కింగ్ దగ్గర త్రాగునీరు, టాయిలెట్స్ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. 2వేల వాహనాలు ఆగేందుకు దోర్నాల లలో అవకాశం ఉందని జేసీ కి అధికారులు వివరించారు. పార్కింగ్ స్థలం లో షామియానాలు., కుర్చీలు, త్రాగునీరు ఏర్పాటు చేసుకోవా లని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఇన్ ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, డీఎస్పి నాగరాజు తదిత రులు పాల్గొ న్నారు.జిల్లా పౌర సంబంధా ల అధికారి వారిచే జారీచేయడమైనది.

## ధర్మనిధి సేకరణలో భాగస్వాములు కావాలి: బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షులు.

రావూరి ఆంజనేయులు.




**(రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు. చెరుకువల్లి, ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** భారతదేశ సనాతన ధర్మ పరిరక్షణ కోసం చేపట్టిన ధర్మ నిధి సేకరణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు రావూరి ఆంజనేయులు అన్నారు. జిల్లా దేవాలయాల ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ధర్మనిధి సేకరణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనవంతుగా 5116/- రూపాయలు సభ్యులకు అందజేసి ధర్మనిధి సేకరణ ప్రాముఖ్యతను స్థానికులకు తెలియపరిచారు. కార్యక్రమంలో రేపల్లె సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ, ధర్మనిధి సభ్యులు ,స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## చేనులో అగ్నిప్రమాదం..మంటల్లో చిక్కుకుని రైతు మృతి..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండలంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది.జూపాడు బంగ్లా మండలంలోని పొలిమేర ప్రాంతంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఓ రైతు ప్రాణాలు కోల్పోయాడు.నందికొట్కూరు పట్టణంలోని కోట వీధికి చెందిన బంగారు చిన్న శేఖర్ రెడ్డి తన సొంత వ్యవసాయ భూమిలో మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నాడు.బుధవారం తన పొలంలో పెరిగిన కంప చెట్లను తొలగించేందుకు చేనుకు వెళ్లిన సమయంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగినట్లు సమాచారం.మంటలు వేగంగా వ్యాపించడంతో ఆయన బయటపడలేక మంటల్లోనే చిక్కుకుని అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా,లేక ఎవరైనా కావాలని నిప్పంటించారా అనే అంశంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.మృతుడి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలని కోరుతున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కిర్లంపూడి పోలీసులకు యూనిఫామ్ డ్రెస్సులు బహుకరించిన బొదిరెడ్ల సుబ్బారావు

అభినందించిన సిఐ వైఆర్కె శ్రీనివాస్,ఎస్సై జి సతీష్ కుమార్



**కిర్లంపూడి, ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** ప్రజా భద్రత కోసం నిత్యం అంకితభావంతో సేవలందిస్తున్న పోలీసుల సేవలను గుర్తించి వారికి కిర్లంపూడి పోలీస్ స్టేషన్లో యూనిఫామ్ డ్రెస్సులు జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్,కృష్ణవరం గ్రామ టీడీపి నాయకులు బొదిరెడ్ల సుబ్బారావు బహుకరించారు.ఈ కార్యక్రమంలో బొదిరెడ్ల సుబ్బారావుతో పాటు ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ,జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ మెంబర్ భూపాలపట్నం ప్రసాద్,కాకినాడ జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చదరం చంటిబాబు,మండల తెలుగు యువత కార్యదర్శి గండే కాశీ విశ్వనాథ్,జగపతినగరం సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు,సీనియర్ నాయకులు తూము కుమార్,కిర్లంపూడి సొసైటీ అధ్యక్షులు కుర్ల చినబాబు,చిల్లంగి యువ నాయకులు కాళ్ళ వెంకటేష్ పాల్గొని వారికి యూనిఫామ్ డ్రెస్సులు అందచేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోలీసుల సేవలు సమాజానికి ఆదర్శమని,వారి కష్టానికి తగిన గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ సందర్భంగా బొదిరెడ్ల సుబ్బారావును జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్,కిర్లంపూడి ఎస్సై జి సతీష్ కుమార్ అభినందించారు.

## ప్రముఖ సీనియర్ న్యాయవాది మైరా ముడు మృతి.

సంతాపం తెలిపిన, జడ్జి న్యాయవా దులు.



**పత్తికొండ ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** అనారోగ్యంతో పత్తికొండ ప్రము ఖ సీనియర్ న్యాయవాది ఆవుల మైరా ముడు (57) అనారోగ్యంతో బుధవారం ఉదయం మృతి చెందారు.విషయం తె లుసుకున్న పత్తికొండ బార్ అసోసియేష న్ అధ్యక్షులు మధుబాబు అధ్యక్షతన కార్యాలయంలో న్యాయవాదులు సం తాప సభ ఏర్పాటు చేశారు.ఈ సభలో న్యాయవాదులు రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మా ట్లాడుతూ.బడుగు, బలహీన వర్గాలకు సీనియర్ న్యాయవాది మైరాముడు అండగా నిలిచేవారని వివరించారు. అం దరితో కలిసి మెలిసి ఉండే సీనియర్ న్యాయవాది మైరాముడు మృతి చెంద డం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశా రు.అనంతరం న్యాయవాదులు మైరా ముడు స్వగృహానికి చేరుకొని మైరాము డు భౌతికాయాన్ని సందర్శించి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.అదేవి ధంగా జూనియర్ సివిల్ కోర్టు జడ్జి జోష్న దేవి సీనియర్ న్యాయవాది మైరాము డు మృతి భౌతికాయని సందర్శించి కు టుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్ర మంలో సీనియర్ న్యాయవాదులు గో పాల్ రెడ్డి,ఎల్లారెడ్డి,వెంకటరాముడు, స త్యనారాయణ,నాగేష్,నాగభూషణం రె డ్డి,పంపాపతి,న్యాయవాదులు రమేష్, ప్రసాద్,మ హేష్,నారాయణస్వామి, కృష్ణయ్య,సురేంద్ర, రంగస్వామి,దామోద రాచారి,సురజ్ నబి,రవి,నరసరావు, జ టంగి రాజు,నెట్టేకల్లు,మునయ్య,కబీర్, రాజశేఖర్,వెంకటేశ్వర్లు,వీరేష్,షాజిద, మధు,నాగరాజు,నాగభూషణం,రజాక్, సాంబ,వీరేష్,లక్ష్మన్న,గోవిందు పాల్గొ న్నారు.మృతుడు మైరాముడికి భార్య తో పాటు కుమారుడు,కుమార్తె ఉన్నా రు.అలాగే జిల్లా గ్రంథాలయ చైర్మన్ తు గ్గలి నాగేంద్రతో పాటు స్నేహితులు,బం ధువులు సీనియర్ న్యాయవాది మైరా ముడు భౌతికాయాన్ని సందర్శించి సం తాపం తెలిపారు.

## ఘనంగా ఘంటసాల 52వ వర్ధంతి వేడుకలు






**యర్రగొండపాలెం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** సినీ మధుర గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు 52వ వర్ధంతి కార్యక్రమం ఘంటసాల కళా పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యర్రగొండపాలెం ఎస్సై పి చౌడయ్య హాజరై ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించదగ్గ గాయకులని ఆయన ఔన్నత్యాన్ని అభివర్ణించారు. ఆయన గానంతో ఎందరో ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు. అనంతరం ఘంటసాల కళాపరిషత్ అధ్యక్షులు చీదేళ్ళ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఘంటసాల కళాపరిషత్ అధ్యక్షులు చీదేళ్ళ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మెడబలిమి అచ్యుత్ రావు, తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు షేక్ ఇస్మాయిల్, తెలుగుదేశం పార్టీ ఎస్టీ నాయకులు సేవ్య నాయక్, ఘంటసాల కళాపరిషత్ అభిమానులు దొంత బాధరయ్య గౌడ్, కెవి నారాయణ, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ తాపీ మేస్త్రీ సంక్షేమ సంఘం సభ్యుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన అధ్యక్షులు అచ్యుత మల్లయ్య



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో గల శ్రీరామ తాపీ మేస్త్రీ ల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు అచ్యుత మల్లయ్య ఆధ్వర్యంలో బుధవారం తమ సంఘంలో గల తాపీ మేస్త్రి అయిన శెట్టి ముసలి నాయుడు అనారోగ్య కారణంతో మరణించినందున ఆ కుటుంబానికి భరోసాగా ఉంటుందని ఆయన దహన సంస్కార నిమిత్తం సంఘం నుండి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా సంఘ సభ్యులు సుమారు వందమంది సభ్యులు ఉన్నారని వారికి ఏ విధమైన కష్టములు వచ్చిన సంఘం తోడ్పడు ఉంటుందని ఆయన అన్నారు ఆయన కుటుంబానికి భరోసాగా ఉండడానికి మా సంఘం నిరంతరం అయ్యన్నపాత్రుడు గారి సర్వతో ముందుకు వెళుతున్నామని గత 20 ఏళ్ల క్రితం అయ్యన్న సారవతో తాపీ మేస్త్రి సంఘానికి 100 మందికి సైకిల్ పంపిణీ చేయడం జరిగిందని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు నక్క శ్రీనివాస్ తమ్మిశెట్టి కోటేశ్వరరావు అంకరెడ్డి సతీష్ సంఘ సభ్యులకు పాల్గొన్నారు

## రోడ్లు డ్రైయిన్లు పనులు త్వరితగతిన పూర్తిచేయాలి శాసనసభ్యులు గొల్లపల్లి



**ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** యానాం కనకాలపేట ధనలక్ష్మీకాలనీలో రోడ్లు-డ్రెయిన్లు నిర్మాణానికి సంబంధించి సుమారు 39,25,525(ముప్పై తొమ్మిది లక్షల ఇరవై ఐదువేల ఐదువందల ఇరవై ఆరు రూపాయలు)మరియు గిరికాలనీలో రోడ్లు-డ్రెయిన్లు పనులు సంబంధించి సుమారు 26,11,427(ఇరవై ఆరులక్షల పదకొండు వేల నాలుగువందల ఇరవై ఏడు రూపాయలు)తో పనుల ప్రారంభానికి శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ జె.ఇ లక్ష్మి,ఫీల్డ్ ఇన్స్పెక్టర్ ఆదిబాబు,కాంట్రాక్టర్ రఘురామ్ మరియు కనకాలపేట పెద్దలు కార్యకర్తలు, నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మెడ్ ప్లస్ ఫార్మశీతో ప్రజలకు అందుబాటులో నాణ్యమైన మందులు

**శంఖవరం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఫార్మశీ మందులను మెడ్ ప్లస్ ఫార్మశీ అందుబాటులోకి తెస్తుందని మెడ్ ప్లస్ జిల్లా మేనేజర్ లక్ష్మణ్ తెలిపారు. మండల కేంద్రం శంఖవరంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడ్ ప్లస్ ఫార్మశీ ఫ్రాంఛైజీ పొందిన హీల్ ఫార్మశీ బ్రాంచిని ప్రముఖ ఐరన్ షాపు యజమాని కుసుమంచి సీతారామాంజనేయులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మెడ్ ప్లస్ ప్రతినిధులు లక్ష్మణ్, సూపర్వైజర్ రహీమ్ ముఖ్య అతిథులుగా హాజరుకాగా, వీరికి హీల్ ఫార్మశీ యజమాని శ్రావణి స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా జిల్లా మేనేజర్ లక్ష్మణ్ మాట్లాడుతూ తమ మెడ్ ప్లస్ సంస్థ ఫార్మశీ ఉత్పత్తులను ప్రజలకు తగ్గింపు ధరలకు అందిస్తూ, ప్రజల ముంగిటకే అందించే లక్ష్యంతో తమ సంస్థ పనిచేస్తుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బైరా రాంబాబు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మార్స్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



**ఏలేశ్వరం, ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** మార్స్ కంప్యూటర్ కోచింగ్ సెంటర్ మరియు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ అధినేత అడపా దుర్గారావు తల్లి సత్యవతి 9వ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.స్వామి దయానంద సరస్వతి అనాధ ఆశ్రమానికి 25 కేజీల బియ్యం,కూరగాయలు,నిత్యావసర సరుకులు ఆశ్రమ ఇంచార్జ్ శేఖర్ కు అందజేశారు.స్థానిక శివాలయం వద్ద పేదలకు భోజనాలు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో కోరాడ రాజు,గోళ్ళ విజయ్ కుమార్,మద్దుల స్వరూప్,గంపా చరణ్ తేజ్,గంపా అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాయిబ్రహ్మానులకు కిట్లు పంపిణీ చేసిన శాసనసభ్యులు గొల్లపల్లి



**యానం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** యానాం కులవృత్తుల తో జీవనంసాగిస్తున్న నాయిబ్రాహ్మణులకు సుమారు 34 మందికి కుర్చీలు,మరియు కిట్లను యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ పుదుచ్చేరి రాష్ట్ర వ్యాప్తంగా అందరికీ ప్రతీ 3 సంవత్సరాల కోకసారి కిట్లుపంపిణీ చేయడం జరుగుతుందని,కానీ యానాం నియోజకవర్గంలో ఉన్నవారికి 8 యేండ్లు 10 యేండ్లు కోకసారి ఇవ్వడం జరుగుతుందని,ఈ కిట్లుకూడా ఆపడానికి అనేకరకాల ప్రయత్నాలు చేసినా సంబంధిత డైరెక్టరు చాలా కృషిచేశారని యానాంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ అధికారి రాజేంద్ర కూడా అనేక సార్లు నాదృష్టికి తీసుకొచ్చారని, ఇకమీద నుండి పుదుచ్చేరిలో ఏ విధంగా ఐతే ప్రతీ 3 సంవత్సరాల కోకసారి ఇస్తున్నారో అదేవిధంగా యానంలో కూడా ఇచ్చేలా నేను కృషి చేస్తానని శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్, సోషల్ వెల్ఫేర్ అధికారి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గండేపల్లి లో ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో అందించిన ఎగ్ కార్డు దుకాణాన్ని ప్రారంభించిన గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లం రెడ్డి రామకృష్ణ







**కాకినాడ జిల్లా గండేపల్లి ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** డి ఆర్ డి ఎ సెర్ప్ నుండి ఎగ్ కార్ట్ దుకాణం గండేపల్లి గ్రామానికి చెందిన కటకం ధనలక్ష్మి కు నూరు శాతం సబ్సిడీతో మంజూరైన వ్యాపార దుకాణాన్ని గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సహకారంతో కూటమి ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందని పూర్తి సబ్సిడీతో ఎగ్ కర్ట్ దుకాణాన్ని అందించి ఒక కుటుంబనాకి జీవనోపాధి కలుగుతుందని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ఎన్నో వినూత్న కార్యక్రమాలు రూపొందిస్తున్నారని ఆదరణ పథకం, చేయూత పథకం, వంటి పథకాలతో పేదలను ఆదుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సన్యాసిరావు, రాజు, బూసమ్మ, పద్మ,వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, పోతుల బుల్లి దొర,ముంగర సూర్యారావు, రెడ్డి సుబ్బారావు, ఇనుప కోళ్ల సంజీవయ్య, పైల వెంకన్న, పెనుగాడి నాగరాజు, వెంపాటి రాంబాబు, ఉండవల్లి గోపి, సానిపినీ తాతారావు, యాక పరదేశి నాయుడు, పైల రమణ, గునిపిల్లి వీరబాబు, గరికిపాటి రమణ, కటకం సత్యనారాయణ, సత్యవరపు మురళి, కొత్త సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


# హైదరాబాద్ రైల్వే స్టేషన్‌లో విషాదం

ఇద్దరు చిన్నారులను అనాథలుగా మిగిల్చి తల్లి మృతి

కుటుంబ సభ్యుల ఆవేదన

**గోకవరం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన టేకుముడి కుమారి (34) సోమవారం హైదరాబాద్‌లో జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందింది. ఈ ఘటన ఆమె కుటుంబాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకుముడి కుమారి, దెయ్యాల రమణ కుమార్తె. ఆమెకు 18 ప్రకాష్ ఏళ్ల క్రితం టేకుముడి ప్రకాష్‌తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ విభేదాల కారణంగా పెద్దల సమక్షంలో దంపతులు విడిపోవడంతో, అప్పటి నుంచి కుమారి తన ఇద్దరు పిల్లల బాధ్యతను స్వయంగా తీసుకుంది. గత పదేళ్లుగా హైదరాబాద్‌లో ఒక ఇంట్లో గృహ సేవకురాలిగా పనిచేస్తూ, కష్టనష్టాలను భరిస్తూ తన పిల్లలను చదివిస్తూ జీవనం సాగిస్తోంది. జీవనోపాధి కోసం పరాయి ఊరిలో పోరాడిన ఆమె, ఇటీవల తన స్వగ్రామమైన కొత్తపల్లికి రావడానికి నిర్ణయించుకుంది. సోమవారం (09-02-2026) సాయంత్రం సుమారు 6.35 నుండి 7.00 గంటల మధ్య హైదరాబాద్‌లోని లింగంపల్లి రైల్వే స్టేషన్‌కు చేరుకుని రాజమండ్రి వెళ్లే రైలుకు టికెట్ కొనుగోలు చేసి వేచి ఉంది. ఈ క్రమంలో ప్లాట్‌ఫాం చివరి భాగం వైపు నడుచుకుంటూ వెళ్తుండగా, అకస్మాత్తుగా వేగంగా వచ్చిన ఎక్స్‌ప్రెస్ రైలు ఆమెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు వెంటనే హైదరాబాద్‌కు చేరుకుని రైల్వే అధికారులను సంప్రదించారు. అనంతరం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం ఆమె మృతదేహాన్ని స్వగ్రామమైన కొత్తపల్లి గ్రామానికి తన కుటుంబ సభ్యులు తీసుకువచ్చారు. ఒకవైపు తండ్రి ఆదరణ లేకుండా పెరుగుతున్న ఆ ఇద్దరు చిన్నారులు, ఇప్పుడు తల్లిని కూడా కోల్పోవడంతో మరింత దుఃఖంలో మునిగిపోయారు. గ్రామస్థులు కుటుంబ సభ్యులు ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి పిల్లల





భవిష్యత్తు కోసం పోరాడిన తల్లి ఇలా విషాదాంతం చెందడం అందరినీ కలచివేసింది. గ్రామ ప్రజలు ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు ఆ ఇద్దరు చిన్నారులకు తగిన సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఇర్రిపాక శివకేశవుల క్షేత్రంలో వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

700 జంటలతో భక్తి పారవశ్యంలో మహోత్సవం





**గోకవరం, ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలోని ఏలేరు నది తీరాన వెలసిన ప్రసిద్ధ శివకేశవుల క్షేత్రం భక్తజనసందోహంతో కిటకిటలాడింది. ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో నిర్వహిస్తున్న దైవ కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు సామూహిక శ్రీరామ సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం ఘనంగా జరిగింది. అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతుల పర్యవేక్షణలో ఈ మహోత్సవాన్ని నిర్వహించారు. కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ -- లక్ష్మీదేవి దంపతులు, తోట సర్వారాయుడు -- సునీత దంపతులు పీఠంపై కూర్చుని వ్రతంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 700 మంది దంపతులు సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించి విశేష భక్తిశ్రద్ధలు ప్రదర్శించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వ్రత కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. వ్రతం అనంతరం భక్తులకు అన్నవరం సత్యనారాయణ స్వామి ప్రసాద ప్యాకెట్లు పంపిణీ చేశారు. సాయంత్రం శ్రీరామ సత్యనారాయణ స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ శాంతి--సమృద్ధి కలగాలని లోకక్షేమార్థం ఈ దైవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మహోత్సవంలో పలువురు ప్రముఖులు, కూటమి నాయకులు, అన్నవరం దేవస్థానం వేద పండితులు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తుల రాకతో ఇర్రిపాక శివకేశవుల క్షేత్రం ఆధ్యాత్మికోత్సాహంతో మార్మోగింది.

## రోడ్డు టాక్స్ కట్టని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కు 3,46,500 రూపాయలు జరిమానా





**డోన్ ప్రతినిధి గణేష్, ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** చీ౨44 డోన్ ౼ూ ఆఫీస్ వద్ద నిర్వహించిన సాధారణ తనిఖీలలో బెంగళూరు నుండి గోరఖ్‌పూర్‌కు వెళ్తున్న అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సు (వాహన సంఖ్య: ౼ూ=02జ7149) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెల్లించవలసిన రోడ్ టాక్స్ చెల్లించకుండా ప్రయాణిస్తున్నట్లు గుర్తించబడింది. ఈ సందర్భంగా సంబంధిత వాహనంపై మోటారు వాహన చట్టం ప్రకారం ?3,46,500/- (మూడు లక్షల నలభై ఆరు వేల అయిదు వందల రూపాయలు) జరిమానా విధించబడింది. వాహన యజమానులు మరియు ఆపరేటర్లు సంబంధిత పన్నులు, అనుమతులు పూర్తిగా చెల్లించి, నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపవలసిందిగా సూచించడమైనది. టి. క్రాంతి కుమార్ మోటారు వాహనాల తనిఖీ అధికారి, డోన్.

## ఏవో సుధా మాధురి ఆధ్వర్యంలో రామచంద్రపురంలో 'పొలం పిలుస్తోంది'





**కిర్లంపూడి, ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలంలోని రామచంద్రపురం గ్రామంలో శుక్రవారం ఏవో నాగం సుధా మాధురి ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ శాఖాధికారిణి నాగం సుధా మాధురి హాజరై రైతులతో ముఖాముఖి చర్చించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయాలని సూచించారు.అలాగే పంటల సాగులో ఎదురయ్యే పురుగులు,తెగుళ్ల నియంత్రణకు అవసరమైన పురుగు మందుల వినియోగం,వాటి మోతాదులు,జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా ఈ-క్రాప్ బుకింగ్ చేసుకునే విధానం,దానికి సంబంధించిన దశలవారీ ప్రక్రియను రైతులకు సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకటలక్ష్మి పాల్గొని రైతులకు అవసరమైన సాంకేతిక సహాయంపై సూచనలు చేశారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే పట్టు వస్త్రాల సమర్పణ





**శ్రీశైలం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం వారు స్వామిఅమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. తిరుమల తిరపతి దేవస్థానముల ఉపకార్యనిర్వహణాధికారి శ్రీ ఎం.లోకనాథం దంపతులు మరియు సిబ్బంది ఈ పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది. కాగా ఈ వస్త్ర సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకస్వాములు, వేదపండితులు సంప్రదాయాన్ని అనుసరించి తిరుమల తిరుపతి దేవస్థానం వారికి స్వాగతం పలికారు. ఆ తరువాత పట్టు వస్త్రాలకు పూజాదికాలు నిర్వహించబడ్డాయి. పూజాదికాల తరువాత తిరుమల తిరుపతి దేవస్థానం వారు మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి వస్త్ర సమర్పణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిటిడి ఉప కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమయములో తిరుమల తిరుపతి దేవస్థానం తరపున ఆనవాయితీగా పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతోందన్నారు. బ్రహ్మోత్సవాలలో పట్టువస్త్రాలను సమర్పించడం తమకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు,,,

# పార్టీలకు అతీతంగా ముస్లిం మైనార్టీ ల సమావేశం ఎమ్మెల్యే ప్రతిపాటికి కృతజ్ఞతలు

ముస్లిం కమ్యూనిటీ హాల్స్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం విజయవంతం చేయలి..

మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని







**చిలకలూరిపేట ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్ ):** ముస్లిం మైనారిటీల సామాజిక అవసరాలను, విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు తీర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అన్నారు,స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో ఉన్న మైలవరపు గుండయ్య కౌన్సిల్ సమావేశ మందిరంలో బుధవారం నాడు మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పార్టీలకు అతీతంగా ముస్లిం మైనార్టీ సోదరులతో ఆత్మీయ సమావేశం మున్సిపల్ చైర్మెన్ షేక్ రఫానీ నిర్వహించారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ముస్లిం మైనార్టీ సోదరులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడానికి ముఖ్య కారణం ఏమిటంటే పట్టణంలో సుభాని నగర్, మద్దినగర్ ప్రాంతాల్లో ఉన్న 2 ముస్లిం కమ్యూనిటీ హాల్స్ ఆధునీకరణ పనులు చేపట్టుటకు 60 లక్షల రూపాయలు నిధులు మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయించారని వాటి పనులు ప్రారంభించుకునేందుకు 14 వ తేదీన సుభాని నగర్,17 వ తేదీన మద్ది నగర్ నందు శంకుస్థాపన మహోత్సవంలో పార్టీలకు అతీతంగా ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు,అదేవిధముగా ముస్లిం మైనార్టీ ప్రాంతాల్లో కావలసిన మౌలిక సదుపాయాలు, సమస్యలు ఏమైనా ఉన్నట్లు అయితే మన శాసన సభ్యుల వారి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం ఉందని తెలిపారు, కమ్యూనిటీ హాల్స్ ఆధునీకరణ... ఈ సమావేశంలో ప్రధానంగా సుభాని నగర్, మద్ది నగర్ ముస్లిం కమ్యూనిటీ హాల్స్ అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ భవనాల ఆధునీకరణకు, మౌలిక సదుపాయాల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై నాయకుల నుంచి సలహాలను స్వీకరించారు.

**ఎమ్మెల్యే ప్రత్తిపాటి చొరవకు కృతజ్ఞతలు...**

ఈ సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ముస్లిం మైనార్టీ సోదరులు సమావేశం అవ్వడం ఒక మంచి శుభపరిణామం అని ఆయన అన్నారు,గత 25 గా ఏళ్లుగా మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ఎన్నికల్లో మాత్రమే రాజకీయాలు, ఎన్నికల అనంతరం పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిన విషయం నాకంటే మీకే ఎక్కువగా తెలుసు అని ఆయన అన్నారు,ముఖ్యంగా ముస్లిం మైనార్టీల పట్ల ఆయన ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు,మనం చేసుకొన్న కొన్ని తప్పిదాలవల్ల జాతీయ రహదారికి పడమర వైపున ఉన్న ముస్లిం మైనార్టీ సోదరులు ఇబ్బందులు తొలగలేదని వారి సమస్యను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సమిస్టీగా కలసి కృషి చేద్దామని సూచించారు,అంజూ మన్ కమిటీ అధ్యక్షులు జాన్ పిరా, మాట్లాడుతూ శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి పార్టీలకు అతీతంగా ముస్లిం కమ్యూనిటీ పట్ల, వారి ఉదారతను చాటుకుంటున్న మాట యదార్థం అని ఆయన అన్నారు,అంజూ మన్ కమిటీ ద్వారా ముస్లిం కమ్యూనిటీ అవసరాలకు సంబంధించిన పనులు వారి దృష్టికి తీసుకెళ్లిన ప్రతి పనిని వారు మనం ఆశించిన దానికంటే మిన్నగా చేసి పెట్టారని వారికి మన పట్ల ఉన్న అభిమానానికి మన సమాజ అభివృద్ధికి దోహదపడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కు పార్టీలకు అతీతంగా మన అభివృద్ధికి వారు చేస్తున్న పనులకు వారి ప్రత్యేక చొరవకు కృతజ్ఞతలు తెలిపారు, లక్కీ రోడ్ లైన్స్ అధినేత ఈసుఫ్ అలీ మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఈ ప్రాంత సమష్టి అభివృద్ధి పట్ల,ముస్లిం మైనార్టీల పట్ల వారు ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారని వారి విధులు నూటికి నూరు శాతం సక్రమంగా నిర్వహిస్తూనే మనం కోరిన పనులు ఎంతటి క్లిష్టమైన పనులు అయినా సరే శక్తి వంచన లేకుండా సఫలీకృతం చేస్తారని అన్నారు, కానీ మనం ఏమి చేస్తున్నామో అందరూ ఒక్క సారి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని మన సామాజిక వర్గం పట్ల మనం ఎంత బాధ్యతగా ఉన్నామో ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. వారు చేస్తారు వీరు చేస్తారు అని కాకుండా మన ప్రాంత అభివృద్ధి పట్ల మన బాధ్యత నెరవేరుస్తూనే సమాజం పట్ల సమాజంలో ఉన్న వివిధ వర్గాలకు మన వంతు సహాయ సహకారాలు అందించే విధముగ ఆలోచన చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి , మాజీ మున్సిపల్ ప్రతిపక్ష నాయకులు జమాల్ బాషా,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ అబ్దుల్లా, మాజీ కౌన్సిలర్ సయ్యద్ బషీర్.మాజీ కో ఆప్షన్ సభ్యులు అల్లిమియా,వేటపాలెం సుభాని. ముల్లా కరిముల్లా. అజారుద్దీన్, ముఫ్తీ అనస్ ఖాన్. ఇమామ్. కరిముల్లా. తదితరులు మాట్లాడారు

**ముస్లిం మైనారిటీల వినతులు..**

మదర్ థెరీసా కాలనీ, టిట్కో, అరిఫుల్ల నగర్, ఎన్టీఆర్ కాలనీ ప్రాంతాల్లోని ముస్లింల కోసం ప్రత్యేకంగా బరియల్ గ్రౌండ్ (స్మశాన వాటిక) స్థలాన్ని కేటాయించాలని కోరారు.పురుషోత్తపట్నంలోని అందుబాటులో ఉన్న స్థలంలో నూతనంగా కమ్యూనిటీ షాదీఖానా నిర్మించేలా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి నిధులు కేటాయించాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానికి ఈ కార్యక్రమానికి విచ్చేసినఅంజిమన్ కమిటీ బాధ్యులు, పట్టణంలోనీ ముస్లిం మత పెద్దలు వివిధ పార్టీల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పాల్గొని శాలువాతో సత్కరించారు

# నర్సాపురంలో దాడి ఘటనపై ఆందోళన కుట్రదారులపై కఠిన చర్యల కోరుతూ ఐటీడీఏకు ఫిర్యాదు






**రంపచోడవరం, ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** రంపచోడవరం మండలం నర్సాపురం గ్రామంలో చోటుచేసుకున్న దాడి ఘటనపై బాధితులు, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీ పేరుతో పిలిపించి పథకం ప్రకారం దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మరియు జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే... నర్సాపురం గ్రామంలో నిర్వహించిన పంచాయతీ సమావేశానికి హాజరైన పొడియం అరుణకుమారి మరియు మరికొందరిపై కొందరు వ్యక్తులు అకస్మాత్తుగా దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రాణభయంతో ఇళ్లలోకి వెళ్లి తలుపులు వేసుకున్న వారిని బయటకు లాగి విచక్షణారహితంగా కొట్టినట్లు బాధితులు తెలిపారు. ఈ ఘటనలో అరుణకుమారి తీవ్రంగా గాయపడగా, ఆమె ప్రస్తుతం రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మరియు భారత్ ఆదివాసి పార్టీ నాయకులు ఆసుపత్రికి వెళ్లి బాధితురాలిని పరామర్శించి సంఘీభావం ప్రకటించారు. బాధితులకు అండగా ఉంటామని, చట్టపరమైన పోరాటం కొనసాగిస్తామని భరోసా ఇచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసులను పరస్పరం గొడవపడేలా ప్రేరేపిస్తున్న శక్తులపై కఠిన చర్యలు అవసరమని వారు పేర్కొన్నారు. ఆదివాసులు పరస్పర ఐక్యతతో సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

దాడి ఘటన వెనుక మైనింగ్ కార్యకలాపాలపై ఉన్న వివాదాలే కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్వారీల వల్ల జరుగుతున్న నష్టం, అవినీతి అంశాలపై ప్రశ్నించినందుకే హత్యకు కుట్ర పన్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. అధికార యంత్రాంగం తక్షణమే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

**వైద్య నివేదికలపై సందేహాలు**

ఇక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అరుణకుమారి వైద్య సేవల విషయంలోనూ అనుమానాలు వ్యక్తం చేశారు. దాడి అనంతరం తీవ్ర నొప్పులతో రాత్రి ఆసుపత్రిలో చేరిన ఆమెకు తీసిన ఎక్స్‌రేలో ఎముక విరిగిందని ఒక వైద్యుడు తెలిపినప్పటికీ, మరుసటి రోజు మరో వైద్యుడు ఎలాంటి విరగుడు లేదని చెప్పినట్లు ఆమె తెలిపారు. ఈ విభిన్న నివేదికలపై స్పష్టత ఇవ్వాలని కోరుతూ ఉన్నత వైద్యాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. కేసు తీవ్రతను తగ్గించే ప్రయత్నం జరుగుతోందనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు మోడిద నూకరాజు, ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, భారత్ ఆదివాసి పార్టీ నాయకుడు మద్దేటి అంజిరెడ్డి, నాయకులు పీక ప్రసాద్, చోడి ఏడుకొండలరావు దొర, కంగాల అబ్బాయి దొర, కలుముల ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు. ఈ ఘటనపై అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రాంతీయ ప్రజలు కోరుతున్నారు.

## కాలువ గట్ల ఆక్రమణలపై తగిన చర్యలు-చింతలూరు నీటిపారదల సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి



**ఆలమూరు, ఫిబ్రవరి 11(అఖండ భూమి న్యూస్):**చింతలూరులో జొన్నాడ - వెదురుమూడి కాలువకు సంబంధించిన గట్ల ఆక్రమణలు తొలగించి రైతులకు న్యాయం చేస్తామని చింతలూరు నీటిసంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి తెలిపారు. చింతలూరు గ్రామ పంచాయతీ కార్యదర్శికి వీరన్నచౌదరికి సదరు కాలువ హద్దులు, ఆక్రమణలపై ఆయన దరఖాస్తు చేయగా సర్వేయర్ అనూష, వీఆర్వో శేఖర్, సిబ్బందితో కల్సి బుధవారం సర్వే నిర్వహించారు. ఆక్రమణలను గుర్తించామని సర్వేయర్ తెలిపారు. వాటి వివరాలను ఉన్నతస్థాయి అధికారులకు తెలియజేస్తామన్నారు. నీటిపారుదల శాఖ ఆస్తులను ఆక్రమించుకున్నవారికి సంబంధిత శాఖ సిబ్బంది ద్వారా నోటీసులు పంపిస్తామని, వారి స్పందనను అనుసరించి ఆపై చర్యలు తీసుకుంటామని నీటిపారుదల సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి మీడియాకు తెలిపారు.

## వాహనదారులకు పోలీస్ వారి సూచనలు-ఎస్సై జి. నరేష్



**ఆలమూరు, ఫిబ్రవరి 11(అఖండ భూమి న్యూస్):**ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్ నుండి వెదురుమూడి వరకు ఆర్ అండ్ బి రోడ్డు వేయడం జరుగుతున్న కారణంగా ఆలమూరు ఎస్సై నరేష్ మాట్లాడుతూ భారీ వాహనాలు, లారీలు, ఓఎన్జిసి వెహికల్స్,ఇతర వాహనాలను వెదురుమూడి రోడ్డు మార్గాన వెళ్లకుండా నిలిపివేయడం జరుగుతుందని, వాహనదారులకి అంతరాయం కలగకుండా ట్రాఫిక్ మళ్లించడం జరిగిందని, ప్రజలు ప్రయాణికులు సహకరించాలని ఎస్సై నరేష్ తెలియజేశారు.

## జి మాడుగుల మండలంలో రహదారుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్.



**జి.మాడుగుల, ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో జరుగుతున్న పనులు నిర్దేశిత గడువు లోగా రహదారుల నిర్మాణ పనులను పూర్తిచేయాలని గిరిజన సంక్షేమ, పంచాయతీ రాజ్, పిఐయు ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం జి మాడుగుల మండలంలో పరిధిలోగల పలు పనుల పురోగతిలో ఉన్న వివిధ గ్రామాల మధ్య రహదారుల నిర్మాణ పనులను పరిశీలించారు. మండలంలో కుంబిడి సింగి బ్రిడ్జి, బొయితలి నుండి గున్న లోవ మధ్య 15 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న బీటీ రోడ్డును, గుర్మతి నుండి గొడ్డుబుసలు మధ్య నరేగా నిధులతో 1.6 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న బి టి రోడ్ల పనుల పురోగతి ఎంత మేరకు జరిగిందో క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, నిర్మాణ పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని, మార్చి లోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. రోడ్ల నిర్మాణంలో మలుపుల వద్ద, గ్రామాల వద్ద సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం శారీరక, మానసిక ఆరోగ్యం ఉల్లాసం కొరకు క్రీడలలో పాల్గొనాలని, పలు మెలకువలు సూచిస్తూ స్థానిక యువతలో ఉత్సాహం నింపుటకు వారితో కలిసి వాలీబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి డేవిడ్ రాజు, పి ఐ యు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి కుమార్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కొండయ్య పడాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలి



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం గ్రామ పంచాయతీలో ప్రజలు ఇంటి పన్నులు చెల్లించి గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి పి రామ సుబ్బయ్య తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 ఈ ఆర్థిక సం వత్సరానికి సంబంధించి గ్రామ పంచాయతీలో ప్రతి ఇంటి యజమాని పన్ను చెల్లించాలని తెలిపారు. ఆస్తిపై హక్కులు బలడటంతో పాటు పంచాయితీ నిర్వహణ,డ్రైనేజీ వ్యవస్థపారిశుద్ధం, వీధి లైట్లు, మంచి నీటి సరఫరా,పరిశుభ్రత మెరుగు పరచి,గ్రామం అభివృద్ధి జరగాలంటే తప్పనిసరిగా ఇంటి పన్ను సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని రామ సుబ్బయ్య కోరారు.

## ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి:

**డాక్టర్ శ్రీనాథ్**

**రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్)**: ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కొడాలి పాపారావు, శ్రీమతి రాజారత్నం దంపతుల జ్ఞాపకార్థం ఈనెల 18, 19 తేదీల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యులు ఆచంట శ్రీనాథ్ బుధవారం లో తెలిపారు. మండలంలోని గూడవల్లి గ్రామం కళ్యాణ మండపంలో బసవతారకం ఉ ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సౌజన్యంతో నిర్వహించే ఈ వైద్య శిబిరాన్ని చెరుకుపల్లి, చుట్టుప్రక్కల ప్రాంతాల్లోని వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. శిబిరంలోవైద్య పరీక్షలు చేయించుకోవాలనుకునేవారు చెరుకుపల్లి లోని డాక్టర్ పాపారావు హాస్పటల్లో లేదా 9866409616 నంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలియపరిచి నమోదు చేయించుకోవాల్సిందిగా తెలిపారు.

## రిట్టమానుపాలంలో దీన దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి

నివాళులు అర్పించిన పాడేరు ఏఎంసీ చైర్మన్ మచ్చల మంగ తల్లి



**కొయ్యూరు అల్లూరు జిల్లా ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** భారతీయ జన సంఘ నేత తత్వవేత్త పండిట్ దీన దయ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలు కినపర్తి పంచాయతీ రిట్ట మాను పాలెం లో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాడేరు ఏఎంసీ చైర్మన్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలుమచ్చల మంగ తల్లి దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మంగతల్లి మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ దినోత్సవ సేవలను ప్రజలకు అందించడం జరిగిందన్నారు. అలాంటి మహానుభావులకు నివాళులు అర్పించడం ఎంతో భాగ్యమని ఆమె గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు కోన వెంకట్ సుర్ల మణికంఠ మహిళలు అధిక సంఖ్యలో బిజెపి పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## దేవాలయాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతోరీరు మండలంలో తరచూ దొంగతనాలు జరుగుచున్నందున ప్రజల శ్రేయస్సు కొరకు దొంగతనాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఆలయాల్లో మరియు గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నాతవరం మండలం గునుపూడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ పరదేశమ్మ తల్లి ఆలయంలో మరియు గ్రామంలో అన్ని రోడ్లు కవర్ అయ్యే విధంగా సీసీ కెమెరాలు నాతవరం పోలీసు వారి సహకారం మేరకు నిర్వహించడం జరిగింది . నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు మరియు సర్పంచ్ వేముల సూర్యనారాయణ ఎక్స్ సర్పంచ్ సుర్ల స్వామి నాయుడు తెలుగుదేశం పార్టీ యూత్ మండల అధ్యక్షులు సాయి ఆధ్వర్యంలో కెమెరాల ఏర్పాటు చేయడం జరిగినది

## మీడియా ప్రతినిధులతో వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ఆత్మీయ సమావేశం

వైసీపీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరిన గిరిబాబు





**ప్రత్తిపాడు ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** వైసీపీ రాష్ట్ర పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం,ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ప్రత్తిపాడు,కిర్లంపూడి మండలాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో కిర్లంపూడిలో వారి నివాసంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మీడియా ప్రతినిధులతో స్నేహపూర్వకంగా మాట్లాడి,ప్రజా సమస్యలు, నియోజకవర్గ పరిణామాలు,రాజకీయ పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు.ప్రజల గొంతుకను పాలకుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని ముద్రగడ గిరిబాబు అన్నారు.వైసీపీ తరపున చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ ఆత్మీయ సమావేశంలో మీడియా మిత్రులు తమ అభిప్రాయాలు,సూచనలు వెల్లడించగా,వాటిని సానుకూలంగా ముద్రగడ గిరిబాబు స్పందించారు.చివరగా సమావేశానికి హాజరైన మీడియా ప్రతినిధులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండల వైసీపీ అధ్యక్షులు రామిశెట్టి నాని, వైసీపీ నాయకులు గౌతు స్వామి,మాజీ ఎమ్మెల్సీ లక్ష్మి శివకుమారి,పెంటకోట నాగబాబు,దలే చిట్టిబాబు,జల్లిగంపల ప్రభాకరరావు,గుడాల వెంకటరత్నం,ఏనుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా శ్రీ స్వామి అమ్మవార్లకు మయూర వాహన సేవ,జరిపించబడుతుంది




**శ్రీశైలం ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తోంది ఇందులో భాగంగా శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో మయూర వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడుతాయి. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రధాన వీధులలో గ్రామోత్సవం జరుగనున్నది. ఈ గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంభాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కునిత, జాంజ్ పథక్ కర్ణాటక డోలు కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గొరవనృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు,నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి

గురువారం 12-02-2026

# మాజీ ఎమ్మెల్యేకు చేదు అనుభవం



**వర్ధన్నపేట ఫిబ్రవరి 11. (అఖండభూమి న్యూస్):** వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికలలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కు మహిళల నుండి చేదు అనుభవం ఎదురయ్యింది. బీసీ తండాలలో ఓట్ల కోసం వెళ్ళిన ఆరూరు రమేష్ కు ఊహించని పరిణామం ఎదురు కావడంతో ఆ వాక్కు అయ్యారు. బీసీ తండాను మున్సిపాలిటీలో కలిపి ఆయన భూ వ్యాపారం అభివృద్ధి కోసం, తండా ప్రజల జీవితాలను నాశనం చేశారని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేను నిలదీశారు. మా జీవితాలను నాశనం చేసిన నువ్వు ఏ ముఖం పెట్టుకొని మా తండాకు వచ్చావని కడిగిపారేశారు. మా తండా అభివృద్ధికి నోచుకోకుండా చేశావని ఆరూరి రమేష్, మాజీ మంత్రి ఎర్రబల్లి దయాకర్ రావు పై తండా మహిళలు దాడికి ప్రయత్నం చేశారు. ఒక మహిళా ఆరూరి రమేష్ చంప చెల్లుమనిపించింది. అక్కడ జనం తిరగబడి తన్నే ప్రమాదం ఉండడంతో ఆరు రమేష్ పోలీసుల సహాయంతో అక్కడి నుండి వెళ్లిపోయారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికలు ఎన్ని కోట్లు ఖర్చుపెట్టిన 6 రమేష్ కు భంగపాటు ఎదురవడంతో తల పట్టుకుని కూర్చున్నట్లు పలువురు చెప్పారు....

# పార్కింగ్ చేసిన డోజర్ మాయం

**రాజపేట ఫిబ్రవరి 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని ఒక పెట్రోల్ బంకులో నిలిపిన (పార్కు చేసిన) డోజర్ (ట్రాక్టర్) మాయమైన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. రాజపేట మండలంలోని పాముకుంట గ్రామానికి చెందిన రఘుపతి దినాకర్ అనే వ్యక్తి తన ట్రాక్టర్ (డోజర్) పెట్రోల్ బంకులో ఆదివారం రాత్రి పార్కు చేసి తన నివాసానికి వెళ్లారు. మరునాడు వచ్చి చూసేసరికి ట్రాక్టర్ మాయమైంది. ఈ పరిణామంతో బాధితుడు కంగుతిని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాలను తనిఖీ చేయగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఒక వ్యక్తి రాత్రి మూడు గంటల అనంతరం తన ద్విచక్ర వాహనాన్ని డోజర్ కు కట్టి తీసుకువెళ్లిన దృశ్యాలు కనిపెట్టారు. పెట్రోల్ బంకులు సీసీ కెమెరాలలో సాంకేతిక లోపం వల్ల రాత్రి సీసీ కెమెరాల చిత్రాలు కనిపించలేదు. సోమవారం తెల్లవారుజామున జరిగిన సంఘటనపై పోలీసులు తరమాదైన శైలిలో విచారణ చేపడుతున్నారు....

# ఎన్నికల సిబ్బందిపై వీధి కుక్కల దాడి

**కరీంనగర్ ఫిబ్రవరి 11. (అఖండభూమి న్యూస్):** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కరీంనగర్ లో ఎన్నికల సిబ్బందిపై వేదికలు దాడి చేశాయి. ఎన్నికల పోలింగ్ ప్రాంగణంలో ఉన్న ఎన్నికల సిబ్బందిపై రెండు పిచ్చికుక్కలు దాడి చేయడంతో సిబ్బంది కంగుతిన్నారు. ఈ దాడిలో గాయపడిన ముగ్గురు అధికారులను వైద్య చికిత్స కోసం, ఎన్నికల శిబిరంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక చికిత్స కేంద్రంలో చికిత్సను అందించి, వ్యాక్సిన్ అందజేశారు. అనంతరం తమ నివాసాలలో వదిలారు....

# ఘనంగా బొందుగుల వర్ధంతి



**రాజపేట ఫిబ్రవరి 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని బొందుగుల గ్రామానికి చెందిన మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్, మాజీ మదర్ డైరీ, అల్డా చైర్మన్ బొందువుల నరసింహారెడ్డి 11వ వర్ధంతి కార్యక్రమం బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామపుర ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు హాజరై ఆయన స్మారక విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అప్పుల ఊబిలో ఉన్న మదర్ డైరీ ని లాభాల బాటలోకి తీసుకువచ్చి, పాడి రైతులకు అనేక సేవలు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, మసిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీకాంత్, మర్ల సిద్ధి ఎల్లయ్య, నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పునర్విభజన




**హైదరాబాద్ ఫిబ్రవరి 11. (అఖండభూమి న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను మూడు కార్పొరేషన్లుగా విభజిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విభజిత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జోన్లు, సర్కిల్లు ఇలా ఉన్నాయి. ఆదిభట్ల, బడంగ్పేట్, జల్ పల్లి, శంషాబాద్, చార్మినార్ జోన్ కాగా సంతోష్ నగర్, యాకుత్పురా, మలక్పేట్, చార్మినార్ జోన్, సంతోష్ నగర్ యాకత్పురా, మలక్పేట్, చార్మినార్, ముసరాం బాగ్, ఖైరతాబాద్ జోన్, ఖైరతాబాద్, యూసుఫ్ గూడా, అమీర్పేట, రాజేంద్రనగర్ జోన్, రాజేంద్ర నగర్, అత్తాపూర్, బహదూర్పూర్, ఫలక్నుమా, చంద్రాయన గుట్ట, జంగం మెట్, గోల్కొండ జోన్, గోషామహల్, కార్వాన్, గోల్కొండ, మెహదీపట్నం, మాసబ్ ట్యాంక్, సికింద్రాబాద్ జోన్ కవాడిగూడ, ముషీరాబాద్, అంబర్పేట్, తార్నాక, మెట్టుగూడదను విభజించినట్లు అధికారులు తెలిపారు....

## ఆర్మూర్ నుండి వేములవాడకు ప్రత్యేక బస్సులు

-మహాశివరాత్రి సందర్భంగా




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మహాశివరాత్రి సందర్భంగా ఆర్మూర్ నుండి వేములవాడకు జాతర స్పెషల్ ప్రత్యేక బస్సులు ఈనెల 14 నుండి 16 వరకు మూడు రోజులపాటు నడపనున్నట్లు ఆర్టిసి డిపో మేనేజర్ రవికుమార్ బుధవారం తెలిపారు. చార్జీలు పెద్దలకు 220 -పిల్లలకు 120 రూపాయలు ఉంటుందన్నారు. ఏ అవకాశాన్ని ఆర్మూర్ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకొని సురక్షితమైన ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేయాలని ఆయన ప్రజలకు కోరారు.

# శోభారాణిని సన్మానించిన నంగునూరు...




**రాజపేట ఫిబ్రవరి 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రానికి చెందిన టిఎంసి అధినేత, శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గాయని పబ్బోజు శోభారాణిని అభినందించి, ప్రత్యేక జ్ఞాపకతో సన్మానించారు. తిరుమల బ్యాంక్ చైర్మన్ నంగునూరు చంద్రశేఖర్ గుప్త ఆధ్వర్యంలో బ్యాంకు వార్షికోత్సవ వేడుకల ఉత్సవాలలో మండలానికి చెందిన పబ్బోజు శోభారాణి బృందం ఆలపించిన ప్రత్యేక భక్తి, సంగీత విభావరి కార్యక్రమం పలువుర్ని ఆకట్టుకుంది. సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ శోభారాణి ఎంతో చక్కగా భక్తి గీతాలు ఆలపించారని అన్నారు. ఆమె పాడిన భక్తి గీతాలు ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రశంసలతోపాటు జ్ఞాపికలను అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ తన భక్తి గీతాలను ఆస్వాదించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**గండీడ్ . ఫిబ్రవరి 11. (అఖండ భూమి న్యూస్ ) :** ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం లాంటిదని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. గండీడ్ గ్రామానికి చెందిన కోస్గి వెంకటమ్మ అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 1,20,000 రూపాయల చెక్కును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి ప్రైవేటు ఆస్పత్రులలో వైద్యం చేయించుకుంటున్న పేదలు అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. పేదలు ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం అన్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు నరసింహ రావు,గండీడ్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు భగవంతు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు మక్సుద్ అలీ, ఉప సర్పంచ్ గుముడాల చెన్నయ్య, నాగరాజు,జగన్ గౌడ్, బాబ్రీ వెంకటేష్,కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న అభ్యర్థులు





**ఆలేరు ఫిబ్రవరి 11. (అఖండభూమి న్యూస్):** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న పలువురు అభ్యర్థులు బుధవారం నాడు ఆయా వార్డులలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఒకటో వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండోవాడు నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మార్క మరియమ్మ మార్కు, బిఆర్ఎస్ అభ్యర్థి మోతే తిరుపతమ్మ వెంకటేష్, బిజెపి అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మూడో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సందుల సురేష్, బిఆర్ఎస్ అభ్యర్థి యాట శివ, బిజెపి అభ్యర్థి శాంతిరెడ్డిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాలుగో వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుత్త శమంత సీతారాం రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థి బీజని కళ్యాణి మధు, సిపిఎం అభ్యర్థి మోరిగాడి భాగ్యలక్ష్మి అజయ్, బిజెపి అభ్యర్థి మంజుల లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఐదో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకింది మురళి, టిఆర్ఎస్ అభ్యర్థి మోరిగాడి మాధవి వెంకటేష్, బిజెపి అభ్యర్థి పాసికంటి సంపత్ లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంగడి ఆంజనేయులు, రాయపురం శ్రీనివాస్, బిజెపి అభ్యర్థి లు తమ ఓట్లను ఆయా కేంద్రాలలో వేశారు. ఏడో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీజని బాలమణి భాస్కర్, బిఆర్ఎస్ అభ్యర్థి బింగి లత రవి, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థి కళ్యాణి, బిజెపి అభ్యర్థి సముద్రాల కల్పన శ్రీధర్ లు ఓట్లు వేశారు. ఎనిమిదో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాము అనిత, బిఆర్ఎస్ అభ్యర్థి పాశికంటి శ్రీనివాస్, బిజెపి అభ్యర్థి బొట్ల సంపత్ లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొమ్మిదో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పస్తతం ఆంజనేయులు, టిఆర్ఎస్ అభ్యర్థి కందుల బాబు, బిజెపి అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పదవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూకంటి సంపత్, బిఆర్ఎస్ అభ్యర్థి పంతం కృష్ణ, బిజెపి అభ్యర్థి బందెల సుభాష్ లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల సరిత శ్రీకాంత్, టిఆర్ఎస్ అభ్యర్థి పోరెడ్డి, బిజెపి అభ్యర్థులు తమ కోటు హక్కును వినియోగించుకున్నారు. 12 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జెట్ట నీరజ సిద్ధులు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మోర్తాల సునీత రమణారెడ్డి, బిజెపి అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య మునగడ కోసం ఓటు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.

# నల్లగుట్ట శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం నుండి ఇరుముడులతో శ్రీశైలం బయలుదేరిన శివ స్వాములు



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11 (అఖండ భూమి న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్ పరిధిలో చిన్న శ్రీశైలం గా పేరుగాంచిన శ్రీ నల్లగుట్ట శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో మండల కాలంగా శివ స్వాములు భక్తిశ్రద్ధలతో, నియమనిష్టలతో శివదీక్ష చేపట్టి శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ శ్రీశైలం మల్లికార్జున స్వామి వారికి ముడుపులను ముట్టజెప్పి దీక్ష విరమించేందుకు బుధవారం ఆలయ కమిటీ చైర్మన్, గురుస్వామి సోమేశ్ యాదవ్ సమక్షంలో సుమారు 120 మంది శివ స్వాములు ఇరుముడులు కట్టుకొని శ్రీ శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానానికి యాత్రగా బయలుదేరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ హాజరయ్యారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అనంతరం సోమేశ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టే కార్యక్రమం నిర్వహించారు. "హర హర మహాదేవ", "ఓం నమః శివాయ" నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా గురు స్వామి సోమేశ్ యాదవ్ మాట్లాడుతూ, శివ భక్తులు నియమ నిష్టలతో దీక్ష చేపట్టి ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. గత 25 సంవత్సరాలుగా శివ స్వాములు మాలలు ధరించి ఇక్కడినుండి వెళ్లి శ్రీశైల మల్లన్నకు ఇరుముడులు సమర్పించడం ఆనవాయితుగా కొనసాగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా శివ స్వాములు సమూహంగా శ్రీశైలం యాత్రకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. శ్రీ శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులతో ఈ యాత్ర విజయవంతంగా సాగాలని భక్తులు ఆకాంక్షించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు రుద్ర. అశోక్, పుప్పాల. భాస్కర్, పోలె. శ్రీకాంత్ సహకారంతో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాలను భక్తులు, శివ స్వాములు స్వీకరించారు. యాత్రకు బయలుదేరిన శివ స్వాములకు కుటుంబ సభ్యులు, భక్తులు పూలమాలలు వేసి ఆశీర్వాదాలు అందించి వీడ్కోలు పలికారు. భక్తులు మరియు శివ స్వాములు వివిధ వాహనాలలో శ్రీశైల క్షేత్రానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో భక్తులు, శివ స్వాములు, వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



INDIAN NATIONAL CONGRESS

Phone (O) : 011-23019320
011-23019080
E-mail : kcvenugopal.org@gmail.com
kcvoffice@gmail.com
Website : www.inc.in

ALL INDIA CONGRESS COMMITTEE

K.C. VENUGOPAL, M.P.
General Secretary

24, AKBAR ROAD,
NEW DELHI-110 011

10.02.2026

**Subject:** Solidarity with Nationwide Strike (Bharat Bandh) on 12th February

Dear Colleagues,

The joint platform of 10 Central Trade Unions, with the support of various farmers' organisations, have called for a nationwide strike (Bharat Bandh) on Thursday, the 12th February, 2026.

This strike has been announced primarily in protest against the BJP led Central Government's labour reforms and economic policies that have weakened workers' protections. The new labour codes have reduced job security, diluted statutory safeguards, and increased employer flexibility in hiring and firing, thereby adversely affecting the rights and interests of workers. Farmers' organisations have also extended their support to the Bandh, reflecting the growing concerns over these policies.

In this context, all Pradesh Congress Committees are requested to extend full solidarity to the nationwide strike on 12th February and stand firmly with workers and farmers in their democratic struggle for justice, dignity, and fair economic policies.

With regards,

Yours sincerely
K.C. Venugopal

To
All PCC Presidents

Copy to: General Secretaries & In-charges

# ఆలేరును కమ్మేసిన పొగ మంచు




**రాజపేట ఫిబ్రవరి 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా బుధవారం నాడు ఉదయం నుండి దాదాపు 8 9 గంటల మధ్యలో పొగ మంచు కమ్మి వేసి, ప్రజలను కనువిందు చేసింది. వాతావరణంలో ఏర్పడే సహజ పరిస్థితి, రాత్రి వేళలో భూమి ఉపరితలం కనబడుతుండగా గాలిలో ఉన్న ఆవిరి చల్లబడుతూ, నీటి బిందువులు నేల దగ్గర గాలిలో తిరుగుతూ ఉండడం వల్ల దూరం స్పష్టంగా కనిపించకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రహదారులపై దూరం స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరుగుతాయని ఆలేరు సీఐ యాలాద్రి, ఆలేరు ఎస్సై వినయ్, రాజపేట ఎస్సై లింగారెడ్డిలు వాహనదారుల సూచించారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు నెమ్మదిగా వెళ్లాలని చెప్పారు. ఫాగ్ లైట్లు ఉపయోగించాలని కోరారు...

## దేశవ్యాప్త సమ్మె -భారత్ బంద్ విజయవంతం చేయాలి

## మండల కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించాలి





ALL INDIA CONGRESS COMMITTEE

K.C. VENUGOPAL, M.P.
General Secretary

24, AKBAR ROAD,
NEW DELHI-110 011

10.02.2026

Subject: Solidarity with Nationwide Strike (Bharat Bandh) on 12th February

Dear Colleagues,

The joint platform of 10 Central Trade Unions, with the support of various farmers' organisations, have called for a nationwide strike (Bharat Bandh) on Thursday, the 12th February, 2026.

This strike has been announced primarily in protest against the BJP led Central Government's labour reforms and economic policies that have weakened workers' protections. The new labour codes have reduced job security, diluted statutory safeguards, and increased employer flexibility in hiring and firing, thereby adversely affecting the rights and interests of workers. Farmers' organisations have also extended their support to the Bandh, reflecting the growing concerns over these policies.

In this context, all Pradesh Congress Committees are requested to extend full solidarity to the nationwide strike on 12th February and stand firmly with workers and farmers in their democratic struggle for justice, dignity, and fair economic policies.

With regards,

Yours sincerely
K.C. Venugopal

To
All PCC Presidents

కొమురంభీం జిల్లా, డి సి సి కార్యాలయం లో అధ్యక్షురాలు ఆత్రం సుగుణ పిలుపు నీచ్చారు. ఆమె మాట్లాడుతు బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక సంస్కరణలు, ప్రజావ్యతిరేక ఆర్థిక విధానాల కారణంగా కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని నిరసిస్తూ 10 కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త వేదిక, రైతు సంఘాల మద్దతుతో రేపు గురువారం దేశవ్యాప్త సమ్మె భారత్ బంద్ కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ బంద్‌కు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఏ ఐ సి సి, సంపూర్ణ సంఘీభావం ప్రకటించింది. అందువల్ల జిల్లా మరియు మండలంలోని అన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సమ్మెను విజయవంతం చేయాలని డీసీసీ కార్యాలయం పిలుపునిస్తుంది. .ప్రతి మండల అధ్యక్షులు తమ తమ మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలి..కార్మికులు, రైతులు, ప్రజాసంఘాలతో సమన్వయం చేకొని శాంతియుతంగా కార్యక్రమాలు చేపట్టాలి. .పార్టీ జెండాలు, ప్లకార్డులతో ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఖండించాలి. .ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఈ ఉద్యమాన్ని విజయవంతం చేద్దాం.

## మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు




**భువనగిరి ఫిబ్రవరి 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా లోని ఆరు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ వస్తుందని పలువురు రాజకీయ నాయకులు అంటున్నారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని అన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పుప్పాల కుటుంబ సభ్యులు




**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మైలార్ గూడెం గ్రామానికి చెందిన పుప్పాల గణేష్ కుటుంబ సభ్యులు ఇటీవల తీర్థయాత్రలకు వెళ్లి, తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని తిరిగి వచ్చిన సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్యను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు..

## బాలయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు



**రాజపేట ఫిబ్రవరి 11.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి అలియాస్ బుర్రకథ బాలయ్య బుధవారం నాడు ఉదయం మరణించిన విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా నాయకులు చిగుళ్ల లింగం పార్టీ నాయకులతో కలిసి బాలయ్య నివాసానికి వెళ్లి, ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి, పార్టీ జెండాను కప్పి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలయ్య కమ్యూనిస్టు పార్టీ పోరాటాలకు ఆకర్షితులై జిక్త రామచంద్రారెడ్డి, బద్దం నరసింహారెడ్డి, చిగుర్ల మల్లయ్య, వీరయ్య, మూల బాలయ్య తో పాటు మంగలి రాములు, గొల్ల ఇస్తారి ల నాయకత్వంలో నిర్వహించిన అనేక పోరాటంలో భాగస్వాములు అయ్యారని గుర్తు చేశారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభలలో బుర్రకథ చెప్పుకుంటూ పోరాటం చేసిన మహనీయులు అని కొనియాడారు. ఆయన మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు అని అన్నారు. బాలయ్య చూపిన పోరాట మార్గంలో పార్టీ శ్రేణులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను నిర్వహించి, సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి మూల పోచయ్య, పేట గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్, నాయకులు దేవి సత్తయ్య, గుర్ర రాములు, జిల్లా వెంకటయ్య, బాలరాజు, బాలయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## హెయిర్ కటింగ్ విషయంలో 25 లక్షల నష్టపరిహారం




**న్యూఢిల్లీ ఫిబ్రవరి 11. (అఖండభూమి న్యూస్):** తనకు హెయిర్ కటింగ్ తాను చెప్పినట్లు చేయలేదని, దానికి కలిగిన మానసికక్షోభకు, తన సర్వీస్ లో లోపానికి రెండు కోట్లు చెల్లించాలన్న హుస్నారాయి అనే మహిళ విషయంలో వినియోగదారుల ఫోరం కోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సవరించింది. సుప్రీంకోర్టులో ఆ మహిళ హెయిర్ కట్ వివాదం ముగిసింది. ఢిల్లీలోని ఐటిసి మౌర్య హోటల్ రాయి అనే మహిళ 2018లో హెయిర్ కట్ చేయించుకుంది. ఈ సందర్భంగా హెయిర్ కట్ లో పొరపాటు చేశారని, తాను చెప్పిన విధంగా చేయలేదని, దీనివలన తనకు మానసిక క్షమా కలిగిందని ఆమె వినియోగదారుల ఫోరంలో కేసు వేసింది. ఈ కేసు విచారించిన వినియోగదారుల పోరం ఐటిసి మౌర్య హోటల్ను రెండు కోట్ల రూపాయలు నష్టపరిహారం ఆమెకు చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. హోటల్స్ యాజమాన్యం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసును విచారించిన సుప్రీంకోర్టు రెండు కోట్ల నష్టపరికారం చాలా ఎక్కువ అని అభిప్రాయపడి, 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని తీర్పు ప్రకటించింది. తప్పుగా ఏర్పాటు చేయడం వలన తన వృత్తికి భంగం కలిగి, తాను ఎంతో మానసిక శోభకు గురయ్యానని ఈ సందర్భంగా మహిళ తెలిపింది. కొంతకాలం పాటు బయటకు రావడానికి అనేక ఇబ్బందులు పడ్డానని ఆ మహిళ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఉద్యోగ దారుల ఫోరం ఇచ్చిన రెండు కోట్ల నష్టపరిహారాన్ని సవరిస్తూ సుప్రీంకోర్టు 25 లక్షలకు విధించింది....

# మదర్ డైరీలో ఇంటి దొంగల అవినీతి

ఒక్కొక్కటిగా బయటకు....

కోటి యాభై లక్షలు కావలసిన చైర్మన్....

డైరెక్టర్ భాస్కర్ గౌడ్ ఆరోపణ....



**రాజపేట ఫిబ్రవరి 11. (అఖండభూమి న్యూస్):** ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం (మదర్ డైరీ) ఇంటి దొంగల అవినీతి రోజు రోజుకు బయటకు వస్తుందని మదర్ డైరీ డైరెక్టర్ సంధిలా భాస్కర్ గౌడ్ అన్నారు. బుధవారం నాడు ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల చెంత చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి పై అవినీతి ఆరోపణలకు సంబంధించిన వివరాలు సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి సంవత్సర కాలంలో ఒక కోటి 58 లక్షల 30 వేల రెండు వందల నలభై నాలుగు రూపాయలు అవినీతికి పాల్పడినట్లు ఆధారాలు బయటకు వచ్చాయని వివరించారు. ఫార్ములా వద్ద, పాలపొడి కొనే దగ్గర, అమ్మే దగ్గర, అట్టెల కొనుగోలు దగ్గర కమిషన్ రూపంలో ఈ సొమ్మును కాజేసినట్లు ఆరోపించారు. ఈ ఆరోపణలు నిజమా, అబద్దమా అనే విషయంపై చైర్మన్ స్పందించాలని డిమాండ్ చేశారు. మదర్ డైరీ లో సొంత నిర్ణయాలతో చైర్మన్ సంస్థకు నష్టం చేకూరుస్తున్నారని ఆరోపించారు. రైతులకు 23 కోట్లకు రూపాయలు, 9 బిల్లుల రూపంలో పాడి రైతులకు బకాయి ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. 10 కోట్లు తీసుకువచ్చి బకాయిలు చెల్లిస్తానని చైర్మన్ ప్రకటించి, ఇదివరకు చెల్లించకపోవడం బాధాకరమని అన్నారు. కమిషన్ రూపంలో సంస్థలు ముంచుతున్న డైరీ డైరెక్టర్లు తమకు అవినీతి సొమ్ము ముట్టిందా, లేదా నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ విషయాన్ని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల చెంత అవినీతి సొమ్ములో భాగస్వామ్యం ఉందా, లేదా తేల్చాలని డిమాండ్ చేశారు. రైతులకు పాల బిల్లులు చెల్లించేందుకు నేడు మదర్ తెరి ఉన్న హయత్ నగర్ లో ఆందోళన నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ పోసుకొండ మధు, బాలరాజు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు....